ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 277 విజయవాడ, ఏప్రిల్ 10, 1969 గురువారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక మాసానికి	5-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నం. 331 విజయవాడ-2.

పిల్లులను తినే ఎలుకలు

జకర్తా, ఏప్రిల్ 9— ఇండోనేసియాలోని కొన్ని పొలాలలో పిల్లులంటే పెద్దనైజులో వుంటే ఎలుకలు వంటలేనను బాగనం చేస్తున్నాయి. ఈ ఎలుకలంటే పిల్లులు కూడా భయపడి పారిపో తున్నాయి. కొన్ని సందర్భాలలో ఈ ఎలుకలు పిల్లులను, పిల్లలను మీదపడి కరచి, చంపివేస్తున్నాయి కూడా. ఈ ఎలుకల బాధ పడ లేని రైతులు వాటిని పట్టుకుని తిండిలేకుండా మార్చి, వదలిపెట్టగా అవి తోటి ఎలుకలను చంపి తినివేస్తున్నాయి.

తెలంగాణా సత్యాగ్రహ ప్రారంభం: 700 మంది అరెస్టు

కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ అచ్యుతరెడ్డి, ఎం. ఎం. హషిమ్, శ్రీ అంజయ్య, శ్రీ మణిక్‌రావుల నిర్బంధం

మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్‌లో పోలీసు కాల్పులలో ఒకని మృతి

సంగారెడ్డిలో హర్తాళ్, భువనగిరిలో లాఠీచార్జి

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి) హైదరాబాద్, ఏప్రిల్ 9— తెలంగాణా అంతటా నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సత్యాగ్రహం జరిపిన సుమారు 700 మందిని అరెస్టు చేసినట్టు అధికార వర్గాలవారు చెప్పగా మొత్తం 3000 మంది అరెస్టు అయినట్టు ప్రజాసమితి వర్గాలు వెల్లడించాయి

హైదరాబాద్‌లో నలుగురు కాంగ్రెస్ శాసనసభ్యులతో సహా మొత్తం 509 మంది అరెస్టు అయ్యారు

మహబూబ్‌నగర్ జిల్లా గద్వాలలో జరిగిన పోలీసు కాల్పులలో కనీసం ఒకరు మరణించారని తెలియవచ్చింది సింగరేణి, భావనగిరి మున్నగు ప్రాంతాలలో కూడా సత్యాగ్రహులను అరెస్టు చేశారు.

నగరంలో అరెస్టు అయినవారిలో 22 మంది బాలికలు కూడా వున్నట్టు పోలీసు కమిషనర్ శ్రీ వి. ఎస్. కల్యాణరావు చెప్పారు. వీరిని నిర్బంధంలోకి తీసుకుని ప్రాసిక్యూషన్ జరపకుండానే విడుదల చేసినట్టు అయన చెప్పారు.

సత్యాగ్రహం ఎట్టి అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాంతియుతంగా జరిగినట్టు అయన పేర్కొన్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద 38 మందిని అరెస్టు చేశారు.

జిల్లాలలో మొత్తం 175 మంది అరెస్టు అయినట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

అమ్మం, అదిలాబాద్. కరీంనగర్‌లలో సత్యాగ్రహం జరగలేదని ఇక్కడకు అందిన అధికార వార్తలు వెల్లడిస్తున్నాయి.

వరంగల్ జిల్లాలో 25 మందిని. నల్గొండలో 15, కల్వకుర్తిలో 25, జడ్చర్లలో ఏడుగురిని, పటాన్‌చెరువులో తొమ్మిది మందిని. ఖాయాయలో 38 మందిని, మెదక్‌లో 11 మందిని అరెస్టు చేశారు.

వనపర్తివద్ద బాష్పవాయు ప్రయోగం

రాళ్ళు విసరుతున్న వందమంది ప్రదర్శకులను చెదరగొట్టే నిమిత్తం వనపర్తి వద్ద పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు

చెన్నూరులో అరెస్టులు

చెన్నూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. గోపాలరావును, ఉపాధ్యక్షులు శ్రీ జగన్నాథరావును, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. నారాయణను పోలీసులు నిర్బంధంలోనికి తీసుకున్నారు.

చేవెళ్ళ

చేవెళ్ళ గ్రామంలో తాలూకా ఆఫీసును మూసివేయాలని కోరుతూ దానిముందు ప్రదర్శనలు జరిపారు.

మరొక జర్నలిస్టు అరెస్టు

మరొక జర్నలిస్టు శ్రీ రమాకాంతరావును నేడు పోలీసులు కాచిగూడ సమీపంలో అరెస్టుచేసినట్టు ప్రజాసమితి వర్గాలు తెలుపుతున్నాయి.

శ్రీ పుల్లారెడ్డి

రాజభవన్ వద్ద సత్యాగ్రహం జరిపిన విద్యార్థి నాయకుడు శ్రీ పుల్లారెడ్డిని పోలీసులు అరెస్టుచేయలేదు, వదలివేశారు.

జంటనగరాలలో సహా తెలంగాణా అంతటా అయిదు వేల మంది సత్యాగ్రహంలో పాల్గొన్నట్టు విద్యార్థి నాయకుడు శ్రీ పుల్లారెడ్డి ఒక ఎత్రికా ప్రకటనలో వెల్లడించారు.

విద్యార్థులు, ప్రజలు కూడా 15 మంది సత్యాగ్రహం కొనసాగించాలని శ్రీ పుల్లారెడ్డి విజ్ఞప్తిచేశారు. సత్యాగ్రహంలో పాల్గొనడానికి 20 వేల మంది విద్యార్థులు సిద్ధంగా వున్నట్టు అయిన చెప్పారు.

"ఢిల్లీ వెళ్ళిన నాయకులకు ఉద్యమంతో సంబంధం లేదు"

తెలంగాణా సమస్యపై ఢిల్లీ చర్చలకు వెళ్ళిన తెలంగాణా నాయకులకు ఉద్యమంతో ఎట్టి సంబంధం లేదని, వారు ఏదైనా అంగీకారానికి సమ్మతించినప్పటికి అందోళనకారులు దానికి అంగీకరించరని శ్రీ పుల్లారెడ్డి పేర్కొన్నారు.

అబిడ్స్‌వద్ద శ్రీ అంజయ్య నాయకత్వాన సత్యాగ్రహం

కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ టి. అంజయ్య నాయకత్వాన అబిడ్స్ సెంటర్‌లో సత్యాగ్రహం జరిపిన 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

సెక్రటేరియట్ వద్ద నాలుగు బృందాలుగా సత్యాగ్రహం జరిపారు, ఒక బృందం బాలురు, మరొక బృందం వ్యాయవాదులు, మూడవ బృందం బాలికలు, చివరి బృందం బాల బాలికలు.

సత్యాగ్రహులు తెలంగాణా మ్యాప్‌వున్న బాడీలను ధరించి నినాదాలుగల అట్టలను ప్రదర్శించారు.

సికింద్రాబాద్‌లోని రు కొ డా లు, హోటల్స్ నేడు పూర్తిగా మూసివేశారు.

ఆరు బస్సులపై రాళ్ళు

సికింద్రాబాద్ ప్రాంతంలో సుమారు ఆరు ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళు విసిరారు.

పాలవ్యాన్ దహనానికి ప్రయత్నం

హైదరాబాద్‌లో నేటి ఉదయం ఒక పాలవ్యాన్‌ను దగ్ధంచేయడానికి ప్రయత్నం జరిగింది. అయితే సమయానికి ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రదర్శకులను చెదరగొట్టారు.

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"మీవారు ఎప్పటికైనా ముఖ్యమంత్రి అవుతాడయ్యా."

జనసంఘం 'పలాయన ధోరణి'

నాలుగవ రోజున మరి 19 మంది అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 9— జనసంఘం కార్యకర్తల ఆదాయవ్యయాలు పేదు ఉద్యోగ సర్కార్స్ దివిజనల్ కార్యాలయ శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు నాయకత్వాన లాడ్ బజార్ గేట్ల ఎదుట "ధరణ" జరిపారని ప్రదర్శించంగా వారిని పోలీసులు తమకస్టడీలోకి తీసుకొన్నారు.

నందిగామ తాలూకా మంచి, హైదరాబాద్ నిటీ మంచి ఎన్నిక చేసిన 19 మంది జనసంఘం వంటిట్లు నేడు హైదరాబాద్ వద్ద సమావేశమై, కార్యాచరణను ఎలా అనుసరించి రాష్ట్రపతి వద్దకు వెళ్ళారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి బర్తరఫ్ చేయాలని తెలంగాణా రక్షణలను కేంద్ర ప్రభుత్వ బాధ్యతపై అమలు చేయాలని. పెద్ద మనుషుల మధ్యవర్తిత్వానికి అంగీకరించిన ప్రతిపక్షాలు ఇవ్వాలని వారు కోరారు చెప్పారు

ఇంకనరకు ఏడుగురు కార్యకర్తలు పంచర్యగా 95 మంది జనసంఘం కార్యకర్తలు అరెస్టయ్యారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు మంత్రివర్గ విస్తరణ

— కొత్తగా 34 మంది ప్రమాణస్వీకారం

భోపాల్, ఏప్రిల్ 9— ఇద్దరు సభ్యులతో మార్చి 26వ తేదీన అధికారంలోకి వచ్చిన మధ్యప్రదేశ్ కొత్త కాంగ్రెసు మంత్రివర్గం నేడు విస్తరించింది.

రెండవ జట్టుగా 34 మంది మంత్రులు నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేశారు.

గవర్నర్ శ్రీ కె. వి. రెడ్డి రాజభవన్‌లో వైభవంగా జరిగిన ఉత్సవంలో కొత్త మంత్రులచేత ప్రమాణస్వీకారం చేయించారు

వారిలో పదమూడు మంది క్యాబినెట్ మంత్రులు, 17 మంది సహాయ మంత్రులు నల్గురు ఉపమంత్రులు వున్నారు

కొలిజట్టుగా పదం రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేసినవారిలో ముఖ్యమంత్రి శ్రీ శ్యామదరిబ్‌తుకా, ఆర్థికమంత్రి శ్రీ కుంజీలాల్ దూబే వున్నారు.

పూర్వపు సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గంలో బాధా 36 మంది సభ్యులవర్గాలలోకెల్లా ఇదే పెద్దవారగాను, పుండేవారు.

శ్రీ శుక్లా మాట్లాడుతూ నల్గురు పార్లమెంటరీ కార్యదర్శులను కూడా స్థానం కల్పించనగలమని దానితో మంత్రుల సంఖ్య 40 వరకు చేరగలదని చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తన ఇండిపెండెంట్ సభ్యులు మంత్రివర్గంలో చేరడానికి ప్రోగ్రెసివ్ విధాయక్‌దళ్ అంగీకరించిన పక్షంలో మంత్రివర్గాన్ని తిరిగి సరిసంపజేయగలనని శ్రీ శుక్లా చెప్పారు.

మంత్రివర్గ సభ్యుల సంఖ్య 40కు చేరిగనప్పుడు మధ్యప్రదేశ్‌లో ఏర్పడిన మంత్రివర్గం ఇదే.

దక్షిణ బొంబాయిలో 28 లక్షల దొంగ బంగారం పట్టివేత

నేర నిరోధకశాఖచే

బొంబాయి, ఏప్రిల్ 10— దక్షిణ బొంబాయి కొలాబా రైల్వేస్టేషన్ వద్ద నేడు తెల్లవారుజామున నేర నిరోధక శాఖవారు 28 లక్షల రూపాయల దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నేరనిరోధకశాఖవారు అందిన సమాచారం ఆధారంతో ఒక విదేశీయుడి వద్ద నుండి ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారందరు వెయ్యి తులాల బంగారంగల 14 పంచులను వదిలి పారిపోయారు.

1966లో నేర నిరోధక శాఖ తన కార్యక్రమాలను ప్రారంభించినప్పటినుంచి ఇంత వరకు 11 కోట్ల 21 లక్షల బంగారాన్ని పట్టుకున్నట్టు శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

బనస్కాంత ఉపఎన్నిక

శ్రీ పాటిల్ సమేతంగా 13మంది అభ్యర్థుల నామినేషన్‌లు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 9— బనస్కాంత నియోజకవర్గంలో జరుగుతున్న ఉపఎన్నికలో పోటీచేయడానికి పదమూడు మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. నిన్నటితో నామినేషన్‌లు సమాప్తమైనాయి.

నామినేషన్‌లు వేసినవారిలో మాజీ రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ పనుభాయి అమర్చే ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ హిమత్ సింఘ్‌జీ వున్నారు.

పోలింగ్ మే నాలుగవ తేదీన జరుగుతుంది. రేపు నామినేషన్‌ల పరిశీలన, ఏప్రిల్ 11 వ తేదీలోగా ఉపసంహరణలు జరుగుతాయి.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

బెంగాల్ నుంచి లోకసభ ఉప ఎన్నికలో పోటీ

కలకత్తా, ఏప్రిల్ 9— పశ్చిమబెంగాల్‌లోని మిడ్నాపూరు నియోజకవర్గం నుంచి లోకసభకు జరగనున్న ఉపఎన్నికలో మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ యునైటెడ్ ఫ్రంట్ సహకారంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు నేడిక్కడ ప్రంట్ వర్గాలు తెలియజేశాయి.

శ్రీ మీనన్ అభ్యర్థిత్వాన్ని గురించి ప్రంట్ ఒకటి, రెండు రోజులలో అధికార ప్రకటన చేయగలదని భావిస్తున్నారు.

బంగ్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ పదిన్ మైతి మృతి కారణంగా ఈ స్థానం ఖాళీ అయింది. మే 11వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

మితవాద కమ్యూనిస్టు పార్టీ ఈ ఉపఎన్నికకు అభ్యర్థిగా శ్రీ మీనన్ పేరును సూచించగా, బంగ్లా కాంగ్రెసు బలపరచినట్లు తెలుస్తున్నది. ప్రంట్ మంత్రివర్గం ప్రకారం ఈ స్థానానికి సూచించిన అభ్యర్థిని బంగ్లా కాంగ్రెసు ఆమోదించ వలసి వున్నది.

నామినేషన్‌లకు చివరితేదీ ఏప్రిల్ 10. ఉపసంహరణకు ఆఖరితేదీ ఏప్రిల్ 19.

ఫ్రెంచి రెఫరెండం

ప్రజలు తిరస్కరిస్తే పదవీ త్యాగానికి డిగోల్ నిర్ణయం

పారిస్, ఏప్రిల్ 9. వచ్చే 27వ తేదీనజరగనున్న రెఫరెండంలో ఓడిపోయి ఎక్కువ శాతం కూడా అధికారంలో వుండబోనని ప్రెసిడెంటు డిగోల్ స్పష్టంచేసినట్టు పారిస్ వార్తవత్రిక ప్రకటించింది.

ఫ్రెంచి ప్రజలు రెఫరెండంను తిరస్కరించిన పక్షంలో తాను గంటసేపుకూడా అధికారంలో వుండనని దానిలో అంతర్జాతీయంగా ఫ్రెంచ్ ప్రతిష్ఠ దెబ్బతినగలదని ప్రెసిడెంటు డిగోల్ అన్నారు.



"ఆత్మ విశ్వాసం"

"తెలంగాణా రక్షణల అమలుకు జబల్పూరులో సత్వరమే చర్యలు గైకొనాలి"

ప్రతిపక్ష నాయకుల సమావేశంలో పలువురి విజ్ఞప్తి: ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయాలని శ్రీ రంగా సూచన

శ్రీ బ్రహ్మానందరెడ్డి ముందుగా రాజీనామా చేయాలని కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీ నాయకుల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

ఆంధ్రప్రదేశ్‌ను విభజించి, ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటు చేయాలన్న వాదనను స్వతంత్రపార్టీ మినహా మిగిలిన ప్రతిపక్షాల నాయకులందరూ వ్యతిరేకించారు.

అయితే తెలంగాణా ప్రజలకు ఈవరకే ఇచ్చిన రక్షణలు సమర్థంగా అమలు జరిగేటట్టు వారికి హామీ నివ్వడానికి సత్వరమే తగు చర్యలు గైకొనాలని వారు సూచించారు.

తెలంగాణా పరిస్థితిని చర్చించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటు చేసిన ప్రతిపక్ష నాయకుల సమావేశం సూచనమేరకు పైగా జరిగింది.

తెలంగాణా మిగులు నిధులను మిగతా ఆంధ్రప్రదేశ్‌లో ఏ మేరకు ఖర్చు చేసినదీ నిర్ణయించడానికి, నిరుద్యోగ పరిస్థితిని గురించి పరిశీలించడానికి న్యాయమూర్తులతో ఉన్న అధికార సంఘాన్ని నియమించాలని ఈ సమావేశంలో పలువురు సూచించారు.

ఆచార్య రంగా సూచన

స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఒక్కటే సరి ప్రత్యామ్నాయమని అన్నారు. అట్టి పెద్ద మార్పు రావి పక్షంలో మామూలు పరిస్థితులు పునరుద్భవించడానికి అవకాశమని అయన చెప్పారు.

"బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలి"

కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ టూపీష్ గుప్తాలు ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలని సూచించారు. తెలంగాణా ప్రజలలో నిరాశ, నిస్పృహలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి బాధ్యుడని వారు విమర్శించారు.

ఆంధ్ర, తెలంగాణాల మధ్య ప్రస్తుత ఉద్రిక్తతను పరిష్కరించడానికి ఏ సూచనను పరిశీలించడానికైనా ముందుగా ముఖ్యమంత్రి రాజీనామా చేయడం అవసరమని వారు ఉద్ఘాటించారు.

ప్రజాతంత్రను కాపాడి, దౌర్జన్యచర్యలను విడనాడ వలసిందిగా అన్ని పక్షాలనాయకులు తెలంగాణా ప్రజలకు సంయుక్తంగా విజ్ఞప్తి చేయాలన్న సూచననుకూడా ఈ సమావేశంలో చర్చించారు.

అయితే దీనివల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదు పేర్కొంటూ దాన్ని స్వతంత్ర పార్టీ, కమ్యూనిస్టు నాయకులు వ్యతిరేకించారు, సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రామాయి కూడా ఈ ప్రతిపాదన పట్ల ఆసక్తి చూపించలేదు.

ఈ సూచనను ప్రధాని, హోం మంత్రి బలపరచారు కాని, ప్రతిపక్ష నాయకులలో ఏకాభిప్రాయం లేనందువల్ల ఆ ప్రతిపాదనను విరమించారు.

ప్రధాని ప్రసంగం

చర్చను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభిస్తూ తాను ఆంధ్రప్రదేశ్, కేంద్ర నాయకుల ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశానని అన్నారు. ఇది గత కొద్ది రోజులుగా తెలంగాణా సమస్యపై వరుసగా జరుపుతున్న సంప్రతింపులలో ధారగమని అమె చెప్పారు.

ఈ సమస్య పరిష్కారానికి ప్రతిపక్ష నాయకుల సలహాలను, సహకారాన్ని తీసుకొనడానికే తాను ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రధాని తెలియచేశారు.

జాతీయసమస్యగా పరిగణన

తెలంగాణా సమస్యను ప్రభుత్వం జాతీయ సమస్యగా పరిగణిస్తున్నదని హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ స్పష్టంచేశారు.

ఆచార్య రంగా ముందుగా ప్రసంగిస్తూ తాను ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకొని ఇప్పుడే వచ్చానని చెప్పారు.

ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొంటున్న చర్యలను అయన విమర్శించారు. ఈ చర్యల వల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదని తాను అభిప్రాయ పడుతున్నట్టు అయన తెలియచేశారు.

హైదరాబాద్‌లోని కొస్తా ప్రాంతాల ప్రజలకు భద్రత లేదని, ఉభయ ప్రాంతాల ప్రయోజనాల దృష్ట్యా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తప్ప మరొక మార్గంలేదని అయన అన్నారు.

తెలంగాణాలో ఆంధ్రులకు భద్రత లేదన్న శ్రీ రంగా అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని, అయితే ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు తాను సుముఖుడను కానని శ్రీ చెన్నారెడ్డి విశ్వనాథం అన్నారు.

తెలంగాణా మిగులు నిధులనుబట్టి గుండెగోళం కలదని, ఉద్యోగాల విషయంలో

(మిగతా 4 వ పేజీలో)

48 గంటలపాటు కర్ఫ్యూ

జబల్పూరు, ఏప్రిల్ 9— యూనివర్సిటీ ప్రాంతంలో గృహదహనాలు, ఆరాచకవర్గాల పరితంగా సివిల్ లైన్స్ పోలీసు స్టేషన ప్రాంతంలో 48 గంటలపాటు కర్ఫ్యూ విధిస్తూ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ పి. పెథియా ఉత్తర్వు జారీచేశారు.

అంతకుముందు యూనివర్సిటీ ప్రాంతంలో పోలీసులపై రాళ్ళు ఉవ్వెన గుంపుపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కొన్నిచోట్ల గృహదహనాలు జరిగినట్టు కూడా వార్తలు అందినవి.

ఇది ఇలావుండగా యూనివర్సిటీవిద్యార్థులు సమ్మెకు పైన ఛాన్సలర్ ఉత్తర్వు చేశారు. హాస్టల్స్‌లో వున్న విద్యార్థులు ఖాళీచేసి ఇళ్ళకు వెళ్ళాలనికూడా అయన ఆదేశించారు

ఎ. పి. జైన్ అధ్యక్షుడుగా ఇరిగేషన్ కమిషన్

దేశంలో నీటిపారుదల సౌకర్యాల సమగ్ర పరిశీలనకు అరుగురు సభ్యులతో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

పార్లమెంటు సభ్యుడు, మాజీ ఆహారమంత్రి శ్రీ ఎ. పి. జైన్ అధ్యక్షతన అరుగురు సభ్యులతో ఇరిగేషన్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

దేశంలో తమవ్యత్తులో నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధి సమస్యను పరిశీలించి, రెండేళ్ళలో ప్రభుత్వానికి వీరు నివేదిక సమర్పించగలరని భావిస్తున్నారు.

తన తాత్కాలిక నిపారసులను ఈ కమిటీ నిర్దిష్టమైన ఎట్టి సమస్యలపైనా సమర్పించవచ్చు.

రాష్ట్రప్రభుత్వంలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోను సంప్రతించిన పిదప ఈ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఇరిగేషన్ కమిషన్ కేంద్రకార్యాలయం ఢిల్లీలో వుండగలదు దేశంలోని నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధి పథకాలనుగురించి కమిషన్ పరిశీలించగలదు.

ఇరిగేషన్ కమిషన్ పరిశీలనావకాశాలను ఈ దిగువ ఇవ్వడం జరిగింది.

కొనసాగిన ఇరిగేషన్ కమిషన్ తనసిఫారసులను సమర్పించిన 1903 వ సంవత్సరం నాటి నుంచి ఇండియాలో జరిగిన నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధిని గురించి సమీక్షించడం భూమిఉత్పత్తి పరిమాణాన్ని హెచ్చించడానికి నీటిపారుదల సౌకర్యాలు ఏమేరకు దోహదంచేసినవో దానిని గురించి నివేదికను సమర్పించడం, దుర్భిక్ష ప్రాంతాలలోను, ఆహారధాన్యాల కొరత ప్రాంతాలలోను లభ్యంకాగల నీటిపారుదల సౌకర్యాలను పరిశీలించి, అట్టి ప్రాంతాలలో చేపట్టవలసిన అత్యవసరమైన కనీసపు ఇరిగేషన్ పనులను గురించి సూచించడం.

కాయధాన్యాలలో స్వయంసమృద్ధి సాధనకు అవసరికాం ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధికి తగినసూచనలు చేయడం.

క్ష్మహత్తరమైన ఇరిగేషన్ ప్రాజెక్టులలో తగినంతగా నీటిసప్లయి అవకాశాలను పరిశీలించడం, ఇరిగేషన్ ప్రాజెక్టులసుమంజాలు చేయడానికి అవసరమైన నిబంధనావళిని సూచించడం.

1969 ఏప్రిల్ 10 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర చైత్ర బహుళ అష్టమి
అష్టమి: ఉ॥ 6–35 నవమి: తె॥ 4–30
ఉత్తరాషాఢ: రా॥ 7–07
వర్జ్యం: రా॥ 3–10 నుంచి 4–42 వరకు
* * *
1969 ఏప్రిల్ 11 శుక్రవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర చైత్ర బహుళ దశమి
దశమి: రా॥ 2–51 శ్రవణం: సా॥ 6–05
వర్జ్యం: రా॥ 9–57 నుంచి 11–30 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

"అవ్వా, బువ్వా"

"అవ్వా కావాలి, బువ్వా కావాలి" అనే ధోరణిలో కేంద్రప్రభుత్వ నాయకులు వ్యవహరించబోతున్నారా? అయితే, నేడు (బుధవారం నాడు) ప్రతిపక్ష నాయకులతోను, రేపు రాష్ట్ర కాంగ్రెసు ప్రముఖులతోను వారు జరపనున్న చర్చల ఫలితం సున్నకు సున్న, హళ్ళికి హళ్ళి మాత్రమే.

నేటి, రేపటి చర్చలకు ముందుగానే కేంద్ర నాయకులు రెండు ప్రధానమైన నిర్ణయాలకు వచ్చినట్టు న్యూఢిల్లీ అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారని యు. యన్. ఐ. వార్తాసంస్థ తెలియజేస్తున్నది ఆ నిర్ణయాలివి:

(1) ఆంధ్రప్రదేశ్ విచ్ఛిత్తికి సమ్మతించరాదు.

(2) ముఖ్యమంత్రి పదవినుంచి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తొలగింపుకు సమ్మతించరాదు.

ఈ రెండు నిర్ణయాలు పరస్పర విరుద్ధాలన్న విషయం ఈ నాటికికూడా కేంద్రప్రభుత్వ నాయకులకు అర్థంపు కాకపోవడం వింతకాదా, విడ్డూరం కాదా

ఆంధ్ర, తెలంగాణాల మధ్య ఎన్ని తీవ్ర విభేదాలు పొడసూపినా, రెండు ప్రాంతాల ప్రజల నోట రెండు, మూడు నెలలుగా ఒకే ఒక నినాదం వినవస్తున్నది. అది, "డౌన్, డౌన్ బ్రహ్మానందరెడ్డి" అనే వినాదం!

దీనిలో అత్యుక్తి వున్నదా? లేదు, ఆవంతగానైనా లేదు. ప్రస్తుతపు అలజడి ప్రారంభ దశలలో ఉభయ ప్రాంతాలలోను ఈ వినాదం సమానంగా వినబడింది, హెచ్చుగా వినబడింది. ఇంతేకాదు రెండు ప్రాంతాలలోను ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగుల బెట్టడం విస్తృతంగా కొనసాగింది.

ఇంతగా ఉభయ ప్రాంతాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వ్యక్తిని మరి వైదొలగవలసిందిగా చెప్పగల విజ్ఞత కేంద్ర నాయకులకు లేకపోతే ఆంధ్రప్రదేశ్ సమైక్యతను వారు ఏ విధంగా కాపాడగలరో వారికే తెలియాలి.

ప్రస్తుత సంక్షోభానికి మూలకారణం ముఖ్యమంత్రిపట్ల, ఆయన నాయకత్వంపట్ల, ఆయన ప్రభుత్వంపట్ల ప్రజలకు — ప్రత్యేకించి తెలంగాణా ప్రజలకు — విశ్వాసం పూర్తిగా సడలిపోవడమే అందువల్లనే "మీ అసంతృప్తి కారణాలను తొలగించగల"నని ఆయన ఎంతగా చెప్పినా, ఇందునిమిత్తం ఈ చర్యలని, ఆ చర్యలని ఎన్నిటిని ప్రకటించినా, ప్రత్యేకతెలంగాణా ఉద్యమం నానాటికి ప్రబలుతున్నదే తప్ప తగ్గడంలేదు.

ఈ పరిస్థితినే ఇంగ్లీషులో "క్రైసిస్ ఆఫ్ కాన్ఫిడెన్స్"గా పేర్కొంటారు. ఇది వచ్చిన తర్వాత పాత నాయకత్వం పోవాలి, కొత్తది నెలకొనాలి. లేకపోతే చిన్నాభిన్నమై పోయిన విశ్వాసం తిరిగి నెలకొనదు.

ఒకరిచేత చెప్పించుకొనకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి స్వయంగా గుర్తిస్తే అది ఆయనకు ఎంతో గౌరవంగావుండేది. అట్టడుగుకు వెళ్ళిన ఆయన ప్రతిష్ఠ ఏ కొద్దిగానైనా తిరిగి పెరిగేది. కాని, ఇందుకు తగిన దూరదృష్టి, ఇందుకు తగిన నిజాయితీ, ఇందుకు తగిన ఉదాత్తత ఆయనలో ఉంటే, ఆయన ప్రస్తుత సంక్షోభాన్ని అసలు తలమీదికి తెచ్చివేవారా?

వైదొలగవలెనన్న నిర్ణయానికి ముఖ్యమంత్రి స్వయంగా రానట్టి పరిస్థితిలో ఈ మాటను కేంద్ర నాయకులు ఆయనకు చెప్పవలదా? రాష్ట్రంలోని శాసనసభ్యులైనా, రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులైనా చెప్పవలదా?

ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ విషయంలో తమ బాధ్యతను మొత్తంపై సక్రమంగానే నిర్వహిస్తున్నారు. ఆదినుంచీకూడా ఎస్. ఎస్. పి. వారు, తర్వాత స్వతంత్రపార్టీ, పి.ఎస్.పి. వారు, ఇటీవల జనసంఘం, ఉభయ కమ్యూనిస్టు పార్టీలవారు ప్రస్తుత సమస్యా పరిష్కారానికి తగు వాతావరణం నెలకొనడానికి ప్రథమావశ్యకతగా ముఖ్యమంత్రి వైదొలగాలని, లేదా ఆయన ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేయాలని చెబుతున్నారు. కాగా, ఈ విషయంలో తమ కర్తవ్య నిర్వహణలో వెనుకబడుతున్నది కాంగ్రెసుపార్టీకి చెందినవారే. పార్లమెంట్‌లోని ఆంధ్ర కాంగ్రెసు సభ్యులలో ఇద్దరు, ముగ్గురు, రాష్ట్ర శాసనసభలోని వారిలో మరొక ఇద్దరు, ముగ్గురు తప్ప, తక్కినవారు ఎందుకో మౌనముద్ర వహిస్తున్నారు.

తమ ప్రతినిధులైనవారు ఈ విషయంలో తమ కర్తవ్యాన్ని సక్రమంగా పరిపాలించడం లేదు కాబట్టి, రాష్ట్ర ప్రజలు స్వయంగా క్రద్ధ తీసుకోవలసిన సమయం వచ్చింది. ఈ పనిని వారు శాంతంగా చెయ్యాలి. చట్టబద్ధంగా చెయ్యాలి. రైలు స్టేషన్‌లపై, పోస్టాఫీసులపై దాడి చెయ్యడం, బస్సులపై రాళ్ళు రువ్వడం, వాటిని తగుల బెట్టడం, ఇతర విధాల పబ్లిక్ ఆస్తిపాస్తులను నష్టపరచడం, ఇతర శాసనోల్లంఘన చర్యలకు దిగడం — ఇవే ప్రణోద్యమాన్ని నడిపించదమన్న దురభిప్రాయాన్ని వారు తొలగించుకోవాలి. స్వీయాభిప్రాయవ్యక్తీకరణకు ఇవికాక ఇతర పద్ధతులు—ఉత్తమమైన పద్ధతులు, శక్తివంతమైన పద్ధతులు—ఎన్నో వున్నాయని వారు గుర్తించాలి.

నేటి విషమ పరిస్థితులలో వారు చేయవలసింది—చేయదగింది—ప్రస్తుతపు ముఖ్యమంత్రి ప్రజావిశ్వాసాన్ని కోల్పోయినందున ఆయన వైదొలగడం తక్షణావసరమని ప్రధాని ఇందిరకు, హోంమంత్రి చావన్‌కు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని గ్రామగ్రామాలనుంచి టెలిగ్రామ్‌లు పంపించడం. ఇందులోపాటు మరొక పనికూడా వారు చేయాలి. శాసనధిక్కారానికి దిగక, ఊరూర సభలు జరిపి, సమావేశాలు కొనసాగించి, తమ కోర్కెను ఒక తీర్మాన రూపంలో వెల్లడించి, ఆ తీర్మానాన్ని కేంద్రప్రభుత్వానికి పోస్టు చేయాలి.

ముఖ్యమంత్రికి ఆయన పదవి మిగలడమా, లేక ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా మిగలడమా?— ఈ ప్రశ్నకు తమ సమాధానం ఏమిటో నాలుగుకోట్ల ఆంధ్ర ప్రజలు స్పష్టంగా, నిక్కచ్చిగా వెల్లడించాలి; కేంద్రప్రభుత్వ నాయకులకు ఇప్పటికైనా కనువిప్పు కలిగించాలి.

మాటలలో "సెక్యులరిజం", చేతలలో మతమౌఢ్యం

మన సెక్యులర్ రాజ్యాంగం కేవలం రాజకీయాలకు సంబంధించింది కాదు. అది ఒక జీవిత విధానం.

కాని, దాన్ని మన మత నాయకులు, మంత్రులు ఉల్లంఘించడం లేదా?

ఉదాహరణకు. పూరీ శంకరాచార్యుల వారు అస్పృశ్యతను గురించి అన్నమాటలనే చూడండి. మన రాజ్యాంగంలోని ఒక ప్రాథమిక సూత్రాన్ని ఉల్లంఘించినందుకు పూరీ శంకరాచార్యులపై చర్య తీసుకోవాలని కొందరు కేంద్ర మంత్రులు భావిస్తున్నారట. ఆయనపై చర్య తీసుకోరాదని ఇతర మంత్రులు వాదిస్తున్నారట. ఆయనను పార్లమెంటులోను, వెలువల కూడా ఇదివరకే తీవ్రంగా విమర్శించడం జరిగిందని, అలాంటప్పుడు ఆయన పెంట ఆడేసినవాడి ప్రయోజన మేమిటని వీరి వాదన.

పాట్నాలో జరిగిన ప్రపంచ హిందూ సదస్సులో శంకరాచార్యులవారు ఈ వ్యాఖ్య చేశారు. ఈ సదస్సును ఒక కేంద్ర మంత్రి ప్రారంభించారు. అసలు హిందువు అంటే ఎవరో నిర్వచించడం కూడా ఈ సభ కర్తవ్యం.

కాగా, ఒక మంత్రి ఒక మత సంబంధమైన సభను ప్రారంభించ వచ్చునా?"అన్న ప్రశ్న ఏర్పడుతున్నది. ప్రారంభిస్తే, వ్యతిరేకమైన హోదాలో చేయాలా? లేక అధికార హోదాలో చేయవచ్చునా?

ఒక హైడ్రో-ఎలక్ట్రిక్ కేంద్రం ప్రారంభోత్సవంలోనో, ఒక అనికట్టు ప్రారంభోత్సవంలోనో మంత్రులైన వారు హిందూ మత సంప్రదాయానుసారం పూజలు చేయడమనగి ఎన్నోసార్లు జరిగింది. కాని మనది సెక్యులర్ దేశమని చెప్పుకుంటున్నప్పుడు మన మంత్రులు అలా చేయడం సక్రమమేనా? ఇలాంటి పరిస్థితులలో మనది నిజంగా సెక్యులర్ రాజ్యాంగమని విదేశాలవారిని నమ్మించడం కష్టమౌతున్నది. ఈ విషయంలో ఇండియా రెండు నాలుకలతో వ్యవహరిస్తున్నదని విదేశ పరిశీలకులు విమర్శిస్తున్నారు.

దేశంలో ముఖ్యంగా ఉత్తరాదిని ఇప్పటికీ అస్పృశ్యులుగా వున్న లక్షలాది ప్రజల దుస్థితి

శ్రీ

ప్రకాశ్ చంద్ర

గురించి షెడ్యూల్డుకులాల కమిషనర్ ప్రతి సంవత్సరం తన వివేచిక సమర్పిస్తూనే వుంటారు. కాని వాటి ద్వారా తొలగించడానికి సాధకబాధకాలవల్ల వారు ఎంతో బాధపడుతున్నారు.

ఇండియాలో అస్పృశ్యత ఉన్నంతవరకు దేశీ ణాఫ్రికా వాత్యహంకారం పట్ల అది ప్రదర్శిస్తున్న ఆగ్రహం పాశ్చాత్య రాజ్యాంగవారికి అర్థంకాదని ఆ మధ్య నేను బహ్యరాజ్యసమితికి వెళ్ళినప్పుడు ఇండియా వల్ల సానుభూతిగల ఒక విదేశ పరిశీలకుడు అన్నాడు. రాజ్యాంగం అస్పృశ్యతను నిషేధించినా, ఒక వ్యక్తిని అస్పృశ్యుడని పిలవడం ద్వారా అతనిలోని మానవత్వాన్ని కించపరచడం తగదన్న వాస్తవ విషయాన్ని హిందువులు, ఇంకా అంగీకరించలేదని అయన అన్నాడు.

ఇండియా తాను చెప్పేది చేయదని విమర్శించేవారికి శంకరాచార్యుల వారి ప్రకటన బలమిస్తున్నది

ఇటీవల శ్రీ జగ్‌జీవన్‌రామ్‌చే నున్న ప్రసంగాలు దేశంలోని హరిజనులలో హిందూ సమాజంపట్ల ఏర్పడి వున్న ఆసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి.

హరిజనులు మేల్కొని తమ హక్కులకొరకు పోరాడాలని ఆయన ఒక సమావేశంలో హెచ్చరించాడు. హిందువులందరికి సమాన హక్కులిచ్చే విధంగా హిందూ సమాజంలో విప్లవం రావాలని ఆయన హెచ్చరించాడు.

రాజకీయంగా చూస్తే అస్పృశ్యతవల్ల చాలా నష్టం వుంది. గ్రామాలలో హరిజనులు తమ సొంత వర్గాలను స్థాపించుకుంటారు. వీరు తమకు ప్రత్యేక హక్కులు కోరాలంటారు. అలాంటి హక్కులను వారికి ఇవ్వడంవల్ల కొంతకాలమయ్యేసరికి సమాజంలో ఇతరులకంటె హెచ్చు హక్కులుగల వర్గం ఒకటి ఏర్పడుతుంది.

ఈ సమస్యా పరిష్కారం రాజకీయ పక్షాలు ముఖ్యంగా కాంగ్రెసు, జనసంఘాల చేతిలో వున్నదని ఈ రచయిత అభిప్రాయం. కాంగ్రెసు పార్టీ పద్నుగురు సమాజంలోని అన్ని వర్గాలకు చెందినవారైనప్పటికీ. అది సమాజంలో విప్లవాన్ని తీసుకురావడంలో విఫలమైంది. కాంగ్రెసు పునాది గ్రామాలలో వున్నప్పటికీ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో దాని నాయకులు సనాతనులు. వీరికి, జనసంఘం నాయకులకు పెద్ద తేడాలేదు.

తమ పార్టీ సెక్యులర్ పద్ధతులపైనే కాంగ్రెసుకు ప్రతిపక్షంగా రూపొందాలని, సనాతన పద్ధతులు అవలంబించడం మంచిది కాదని జనసంఘంలోని మితవాదులు వాదిస్తున్నారు. అయితే ఇండియా హిందూదేశమని, అందువల్ల మత ప్రధాన రాజ్యాంగం ఇండియాకు వుండాలని వాదించే ఆర్. ఎస్. ఎస్. వర్గంతో ఈ వర్గం పోరాడవలసివుంది అలా జరిగితే, సవర్ణ హిందువుల పరిపాలన అవుతుంది. కాని, అలాంటి ప్రభుత్వాన్ని ఆమోదించే స్థితిలో దేశం లేదని గిట్టిగా చెప్పవచ్చు.

(నాథెన్)

శాంతి, భద్రతల రక్షణలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం

మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ హైకోర్టు న్యాయవాదుల మెమొరాండం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 9—

రాష్ట్రంలో రాజ్యాంగం విచ్ఛిన్నమైన దృష్ట్యా, పరిస్థితి చక్కబరచడానికి రాజ్యాంగరీత్యా సక్రమమైన చర్యలను వెంటనే గైకొనాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టు అడ్వొకేట్ల తరఫున ఒక మెమొరాండం నేడు గవర్నర్‌కు సమర్పించడం జరిగింది.

రాష్ట్రంలో అల్లర్లు జరగడం, దుష్టవ్యతిరేకత పెచ్చుపెరగడం గురించి, ముఖ్యంగా జంటనగరాలలో అల్లర్ల గురించి ఆ మెమొరాండంలో ప్రస్తావించడం జరిగింది.

ప్రజల ప్రాణాలకుకాని, ఆస్తులకుకాని రక్షణ లేదని వారు వివరించారు. ప్రజలకు రక్షణ సమకూర్చే విషయంలో ప్రభుత్వం విఫలమైనట్టుకూడా వారు తెలియజేశారు.

గత నాలుగు నెలలుగా ప్రజలు భయాందోళనలతో నివశిస్తున్నారని, అయినప్పటికి ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి చర్యలు గైకొనలేదని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం విఫలమైనదని కూడా ఆ మెమొరాండంలో వివరించారు.

ప్రభుత్వం తన ప్రాథమిక బాధ్యతైన, శాంతిభద్రతలపరిరక్షణలో విఫలమైనందున, ప్రజాసామ్య సంప్రదాయం ప్రకారం వెంటనే ప్రభుత్వం వైదొలగాలని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

శ్రీ రాజ్‌రెడ్డి, శ్రీ నాదెండ్ల భాస్కరరావుతోపాటు సుమారు పన్నెండు మంది అడ్వొకేట్లు నేడు ఈ మెమొరాండాన్ని గవర్నర్‌కు సమర్పించారు.

"ముఖ్యమంత్రి తప్పుకోవాలి"

శ్రీ ప్రగడ కోటయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వీరాలి, ఏప్రిల్ 9—"ఒక ప్రక్కన ఏమిచేసినా, ఎన్ని చేసినా తెలంగాణా వారికి సంతృప్తి, విశ్వాసం లేదు. సమైక్యతకన్న ఆంధ్రప్రజల అస్తులకే కాక ప్రాణాలకు కూడా రక్షణలేదు. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిరక్షణకు తన ముఖ్యమంత్రి పదవి శ్రీ బ్రహ్మానందరెడ్డి త్యాగంచేసి రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కల్పించడానికి తోడ్పడడం ఉత్తమం" అని మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య సూచించారు.

స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఈ బహిరంగసభకు పట్టణ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు శ్రీ పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

శ్రీ అక్కల కోటయ్య

భువనమండలి సభ్యులు శ్రీ అక్కల కోటయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రజలు తెలంగాణా ప్రాంతంలో విలువను మాట్లాడే దశ కూడా పోయినదని తమ విచారాన్ని వ్యక్తపరచి, వారికి రక్షణలు కలుగజేయడంతో పాటు ఆంధ్రప్రదేశ్ కొనసాగేవిధంగా ముఖ్యమంత్రి ఎలాంటి నిర్ణయమైనా చేయడానికి వెనుకాడరాదని అన్నారు.

శ్రీ ఆరికోటి పానకాలు, శ్రీ స్వర్ణరామకృష్ణయ్యమాట్లాడుతూ, కోట్లాదిరూపాయలు పెట్టుబడులుపెట్టి అవస్థలు పడేకన్నా ప్రత్యేక తెలంగాణా నిర్మాణానికి సమ్మతించడం మంచిదని అన్నారు.

ప్రవాసాంధ్రుల సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్ళారి, ఏప్రిల్ 9— ఇక్కడ ప్రవాసాంధ్రులు మొన్న కంటోన్మెంట్‌లో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ఎట్టి జోక్యం లేకుండా రాష్ట్రపతిపాలనను విధించవలెనని కేంద్ర ప్రభుత్వానికి టెలిగ్రామ్ పంపారు.

సమావేశానికి రైతులు విద్యార్థులు, ఉద్యోగులు పలువురు హాజరై ఆంధ్రప్రదేశ్‌లో నేటి పరిస్థితులపట్ల తమ ఆందోళనను వెలిబుచ్చారు. స్థానిక పత్రికా విలేకరుల సంఘం కార్యదర్శి శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

మరొక సూచన

తెనాలి, ఏప్రిల్ 9— ఆంధ్రప్రదేశ్ హైస్కూల్ వర్కింగ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య నేడొక ప్రకటన చేస్తూ తెలంగాణా ఉద్యమం పట్లారవలెనన్నా దేశంలో అల్లకల్లోలాలు లేకుండా వుండవలెనన్నా వెంటనే శాసనసభలను, మంత్రివర్గాన్ని రద్దు పరచి, ప్రెసిడెంటు పరిపాలనను ప్రవేశపెట్టడం ప్రథమ కర్తవ్యమని అంతకు మినహా ఏమిచేసినా ప్రయోజనం శూన్యమని సూచించారు.

యూత్ ఫోరం విజ్ఞప్తి

గుడివాడ, ఏప్రిల్ 9— ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్ ఫోరం ప్రధానకార్యదర్శి శ్రీ పిన్నమనేని బూపతిరాయుడు నేడొక ప్రకటన చేస్తూ నేటి అందోళనకు, అరాచకానికి ప్రధాన బాధ్యత ప్రభుత్వానిదే అని, వెంటనే శ్రీ బ్రహ్మానందరెడ్డిమంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయవలెనని, ప్రస్తుత మంత్రిమండలి ఉభయ ప్రాంతాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలియజేశారు.

తెలంగాణా అరెస్టులకు మద్రాసు పౌరస్వత్వాల రక్షణ సంఘం నిరసన

మద్రాసు, ఏప్రిల్ 9— మద్రాసు పౌరస్వత్వాల రక్షణసంఘం ప్రత్యేక తెలంగాణావాదుల అరెస్టులను నిరసించింది. ఇట్టి చర్య ప్రాథమిక హక్కుల ఉల్లంఘనమని వ్యాఖ్యానించింది.

కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ శ్రీ ఎ. రామచంద్రన్ ఒక ప్రకటన చేస్తూ, తెలంగాణా ఆందోళనకారులను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151వ సెక్షన్‌క్రింద, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధించడం అక్రమమని, అన్యాయమని ప్రాథమిక స్వత్వాలకు భంగకరమని పేర్కొన్నారు.

తెలంగాణా సమస్యను ఆంధ్ర శాసన సభ ద్వారా లేక రెఫరెండం ద్వారా, పరిష్కరించుకొనడం సముచితంకాగలదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

బ్రిటన్‌లోని సిక్కులు ఆత్మాహుతికి నిర్ణయం

వచ్చే ఆదివారం నుంచి ఒక్కొక్కరి వంతున ప్రారంభం

వాల్వర్‌హంప్టన్, ఏప్రిల్ 9— సిక్కు బస్సు సిబ్బంది తలపాగా, గడ్డాలపై రవాణాపన్ను విధించిన ఆంక్షను తొలగించాలనికోరుతూ బ్రిటన్‌లోని సిక్కులు ఆత్మాహుతి చేసుకొనగలమని ప్రకటించారు.

వచ్చే ఆదివారంనాడు తాను ఆత్మాహుతి చేసుకొనగలనని బ్రిటన్‌లోని సిక్కుల నాయకుడు సోహన్‌సింగ్‌జౌల్లి విన్న ప్రకటించాడు.

తన తరువాత లండన్ నుంచి ప్రచురించే వార్తాపత్రిక ఎడిటర్ శ్రీ జర్నైల్ సింగ్ పర్మార్ ఆత్మాహుతి కాగలరని ఆయన పేర్కొన్నారు. ఈ విధంగా ప్రతి 15 రోజులకు ఒకరు ఆత్మాహుతి కాగలరని కూడా ఆయన అన్నారు.

నిషేధం తొలగించేంతవరకు ఆత్మాహుతి కొనసాగగలదు.

భారతదేశంలోని సిక్కు నాయకులతో ఈ సమస్యను గురించి సంప్రతించానని, తాను ఆత్మాహుతి అయినతరువాత ఇండియాలో నిరసనదినం జరపగలనని ఆయన అన్నారు.

బాలుని సాహసం

పశ్చిమ బెంగాల్‌లో రైలు ప్రమాదాన్ని తప్పించిన వైనం

కృష్ణగంజి(పూర్ణియా), ఏప్రిల్ 9—గ్రామ బాలుడొకడు సాహసం, సమయస్ఫూర్తి ఉపయోగించడంమూలంగా తీవ్రసంభావ్య రైలు ప్రమాదాన్ని తప్పించాడని రైల్వే వర్గాలద్వారా తెలిసింది.

జీప్ తిప్పుతూ మెయిల్ పూర్తి వేగంతో ప్రయాణిస్తూ ఉండగా, చేతులు పైకెత్తి రైలుమార్గం మధ్యలో నిలబడిన ఒక బాలుణ్ణి డ్రైవర్ హఠాత్తుగా చూశాడు. ఎన్నిసార్లు విజిల్ వేసినప్పటికీ ఆ బాలుడు అంగుళంకూడా అక్కడనుంచి కదలలేదు. చివరకు డ్రైవరు బ్రేకువేసి బండిని ఆపవలసి వచ్చింది.

పరిశీలించగా అక్కడకు కొద్ది గజాల దూరంలో ఆరు స్లీపర్లు విప్పబడుకొని కాలిపోవడంతో, రైలు మార్గం బాగా దెబ్బతినిపోయినట్టు కనిపించింది.

మెయిల్ బండి అక్కడ మూడు గంటల సేపు ఉండి, మార్గం బాగుచేసిన తరువాత సిరిగురి బయలుదేరి వెళ్ళింది.

బెంగుళూరులో తమిళసంఘం భవనాన్ని నిర్మించడానికి కేంద్ర విద్యాదుంత్రిత్వశాఖ 60 వేల రూపాయల మేరకు గ్రాంటును మంజూరుచేసింది.

అస్పృశ్యతపై పూరీ శంకరాచార్య ప్రకటన

ఖండించదగిందని శ్రీ నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— అస్పృశ్యతను సమర్థిస్తూ పాట్నాలో శ్రీ పూరీశంకరాచార్య చేసిన ప్రకటన ఖండించ దగిందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప మొన్న ఇక్కడ చెప్పారు.

వర్తికావిలేకరులతో మాట్లాడుతూ, అటువంటి మాటలతో ప్రజల విసుగు చెందివున్నారని, సాంఘిక మత ధోరణులను అర్థం చేసుకోలేని కొంతమంది వ్యక్తులు దేశంలో వున్నారని, మానవ విలువలను గౌరవించలేని సమాజం, మనుగడకు హక్కు లేదని అయన చెప్పారు.

అస్పృశ్యతను శాస్త్రాలు సమర్థిస్తే వాటివల్ల తమకేమీ గౌరవం వుండదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఏప్రిల్ ఎనిమిదవ తేదీన మాట్లాడుతూ తమ రాష్ట్రంలో మద్యనిషేధాన్ని రద్దు చేసే ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు.

బస్సు దహనానికి విద్యార్థుల యత్నం

హైదరాబాద్ బంజారాహిల్స్ ప్రాంతంలో సంఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 9— బంజారాహిల్స్ ప్రాంతంలో విద్యార్థి ప్రదర్శకులు మరొక ఆర్. టి. సి. బస్సుకు నిప్పుపెట్టారు.

అగ్ని జ్వాలలవల్ల వారు చెదపెంటనే అక్కడకు వచ్చి మంటలను ఆర్పివేశారు. కొన్ని సీటు భాగం దగ్ధమైనట్లు తెలుస్తున్నది

బస్సులకు నిప్పుపెట్టడానికి ప్రదర్శకులు చేసిన రెండవ ప్రయత్నమిది.

జమ్మికుంటలో బూట్‌హౌస్ దగ్ధం

హుజూరాబాద్, ఏప్రిల్ 9— జమ్మికుంటలో నాలుగవ తేదీన కొండపల్లి బూట్‌హౌసను గ్యాస్‌నూనె పోసి తగులబెట్టారని, బూట్‌హౌస్ యజమానిని బాకులతో గాయపరచారని అతని ఇంట్లోకొరవడి బంగారు వస్తువులు, మూడువేల నగదు దొపిడీ చేశారని ఇక్కడికి అందిన వార్తలవలన తెలుస్తున్నది. మొత్తం నష్టం సుమారు రు. 12 వేల వరకు ఉంటుందని తెలుస్తున్నది. ఈ సందర్భంగా 21 మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఈ 21 మందిలో శ్రీ కృష్ణంరాజు (మాజీ సర్పంచ్) వున్నందున ఏడవ తేదీన జమ్మికుంటలో నిరసనగా సంపూర్ణ హర్తాళ్ జరిగినట్టు తెలుస్తున్నది.

హుజురాబాద్ సమితి అధ్యక్షుని అరెస్టు

హుజూరాబాద్, ఏప్రిల్ —9 సమితి అధ్యక్షులు శ్రీపి. జగన్నాథరెడ్డిని అరవతేదీన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద అరెస్టు చేశారు.

"ప్రజాకవి" శ్రీ కొత్త రాజిరెడ్డినికూడా ఇదే చట్టంకింద అరెస్టు చేశారు.

ప్రత్యేక తెలంగాణా కోర్కెకు మెదక్ సమితి సమర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 9— మెదక్ పంచాయతీ సమితి ప్రత్యేక తెలంగాణా కోర్కెను సమర్థిస్తూ ఒక తీర్మానం ఆమోదించింది. మెదక్ సమితిలో 48 మంది సర్పంచ్‌లున్నారు. ప్రత్యేక రాష్ట్రంకోసం ఆందోళనను తీవ్రతరం గావించడానికి ఒక కార్యాచరణ సంఘంకూడా ఏర్పాటైనది.

ఇటీవల జరిగిన అత్యవసర సమావేశంలో ఆ[illegible]టిలో ఈతీర్మానాన్ని ఆమోదించారు.

రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో ఈనెల 15వ తేదీనుంచి జరగవలసివున్న హెచ్. ఎస్. సి. ఎస్. ఎస్. సి. మల్టి పర్పస్ పబ్లిక్ పరీక్షలను మూడు వారాల పాటు వాయిదా వేయడం జరిగింది.

విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల ఇక్కట్లు

విజయవాడ, ఏప్రిల్ 9— స్థానిక ప్రభుత్వఆసుపత్రిలో కార్మికులను వైద్యులు సరిగా పరీక్షచేయడంలేదని, బ్రాసియిచ్చిన చీటీ ప్రకారం అక్కడ మందులు కాని, ఇంజక్షనులు కాని లభ్యం కావడం లేదని, బయటనుంచి కొని తీసుకురావలసిందిగా డాక్టరు, సిబ్బంది సలహా ఇస్తున్నారని, సిబ్బంది రోగులపట్ల నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని మొన్న ఇక్కడ జరిగిన విజయవాడ సిటీ కన్వేయన్సు లేబర్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

ప్రభుత్వ ఆసుపత్రి నూతనంగా నెలకొల్పబడుతూ పై విషయాలను పర్యవేక్షణకొరకు ముగ్గురు సభ్యులతో గల ఒక కమిటీని నియమించారు.

రైస్ ఆయిల్ మిల్స్‌లో పనిచేసే శ్రీ కార్మికులకు కనీస వేతనములు విధించి వేజ్‌బోర్డును నియమించినా, ప్రభుత్వం గెజిట్ ప్రకటన చేయనందుకు నిరసిస్తూ వెంటనే గెజెట్ ప్రకటన చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

సమావేశానికి శ్రీ రాంపళ్ళ సద్యోజ్ అప్పలస్వామి అధ్యక్షత వహించారు.

నూతన పంచవర్షప్రణాళిక దిగువతరగతి వర్గాలని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: రాంపళ్ళ సద్యోజ్ అప్పలస్వామి. ఉపాధ్యక్షులు: శ్రీ ముద్దాని నరసింహారావు. ప్రధాన కార్యదర్శి: దేవివేని రామస్వామి, సహాయ కార్యదర్శి: శ్రీ గరే వీరభద్రరావు. కోశాధికారి: శ్రీ ఒరవ పెద అప్పలస్వామి. లర్జనైజింగ్ కార్యదర్శి శ్రీ కొళ్ళ చంద్రయ్య. మరి పదిమంది కార్యవర్గసభ్యులు.

బొంబాయిలో జనసంఘం సభలు

హైదరాబాద్, ఏప్రిల్ 9— భారతీయ జనసంఘం పదిహేనవ మహాసభ ఏప్రిల్ 25 నుంచి 27వ తేదీ వరకు బొంబాయిలో జరుగుతుంది. పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ. బి. వాజ్‌పాయి మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

వ్యక్తిగత ఆరోపణలు విషయమై నోటీసులు

పత్రికా వార్తలే ఆధారంగా వుంటే అనుమతించనని స్పీకర్ రూలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— వార్తా పత్రికలలో ప్రచురించబడిన వార్తల ప్రాతిపదికపై చేసే ఆరోపణలకు సంబంధించి, భవిష్యత్తులో నోటీసులను ఇచ్చేముందు సభ్యులు ఆ ఆరోపణలను వాస్తవమైన కారణాలున్నట్టు తగిన రుజువును తనకు చూపితేనే తప్ప అట్టి నోటీసులను తాను అనుమతించజాలనని స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు లోకసభలో ప్రకటించారు.

గత వారంలో పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ రెండవ వర్తమానం వివాహం చేసుకున్నట్టు కొందరు సభ్యులు ఆరోపణ చేయడం, దానిని ఖండించడం జరిగిన సంఘటన విషయమై

పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపన కృషి

న్యూయార్క్‌లో నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధుల సంప్రతింపులు

సూయెజ్ ప్రాంతంలో తిరిగి శతఘ్ని కాల్పులు

న్యూయార్క్, ఏప్రిల్ 9—

పశ్చిమాసియాలో శాంతి సాధనకు పథకాన్ని రూపొందించే కృషిని నాలుగు అగ్రరాజ్యాలు నిన్న ఇక్కడ ప్రారంభించాయి. అయితే ఈ దశలో ప్రతిష్ఠంభన తొలగింది. పరిష్కారం సాధించడంపట్ల అభిజ్ఞవర్గాలు ఆశాభావం వ్యక్తపరచడం లేదు.

సమితిలోని బ్రిటిష్, అమెరికా, రష్యా, ఫ్రాన్స్ ప్రతినిధులు కడచినవారంలో సమావేశమయి ఎత్తివ అనేదూ సంక్షోభంపై సంప్రతింపులు ప్రారంభించారు. నాలుగు గంటలపేపు సంప్రతింపులు జరిగాయి.

నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధులు తిరిగి నిన్న రష్యన్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ నివాస భవనంలో సంప్రతింపులు కొనసాగించారు.

సూయెజ్ కాల్వవద్ద తిరిగి శతఘ్ని కాల్పులు

వేరుకూడా ఇజ్రాయెల్ దళాలు ఇస్మాలియా, బిట్టర్ లేక్, పోర్ట్‌సాయ్‌ద్ కాల్వవద్ద కాల్పులు ప్రారంభించినట్లు కయిరో ప్రకటించింది.

ఇజ్రాయెల్ దళాలు తీవ్రస్థానాలకు గురైనట్లు ఈజిప్టు ప్రకటించింది. ఇజ్రాయెల్ స్థావరాలలో మంటలు కన్పించాయి. అదే విధంగా ప్రేలుడు సంభవించినట్లు కూడా వున్నాయి.

నూయెజ్ పట్టణం ప్రాంతంలో ఈజిప్షియన్ టాంకును ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెలీ ప్రకటించింది.

నిన్న నూయెజ్ కాల్వవద్ద జరిగిన శతఘ్ని కాల్పులలో 40 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించడమో లేదా గాయపడడమో జరిగినట్లు ఈజిప్టు ప్రకటించింది.

ఈజిప్టుదాడిలో 11 ఇజ్రాయెల్ టాంకులు, నాలుగు శతఘ్ని స్థావరాలు, నాలుగు వాహనాలు, రెండుటాంకు విధ్వంసక శతఘ్నులు, మూడు భూగర్భ రాకెట్ ప్రయోగ స్థావరాలను, నాలుగు గస్తీ కేంద్రాలను, మూడు భవనాలను ధ్వంసం చేసినట్టు కయిరో ప్రకటించింది.

నిన్నటి కాల్పులలో అయిదుగురు ఈజిప్షియన్ సైనికులు మరణించారు.

తూర్పు జర్మనీకి ఇండియా గుర్తింపు

బెర్లిన్ ప్రతినిధి వర్గం నాయకుని విజ్ఞప్తి

తిరువేంద్రం, ఏప్రిల్ 9— పశ్చిమ జర్మనీ ప్రభుత్వం మొత్తం జర్మన్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించజాలదని, అందుచేత జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌ను ఇండియా ప్రభుత్వం గుర్తించాలని విన్న తూర్పు జర్మనీ శాంతిసంఘం కార్యదర్శి శ్రీ ఫ్రిట్జ్ రాథిగ్ కోరారు.

మైత్రీ సహకారాలను పెంపొందించుకొనడానికి జర్మనీ చేసిన ప్రతిపాదనలన్నిటిని పశ్చిమ జర్మనీ నిరాకరించినట్టు అయన తెలిపారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన శాంతిసంఘం జాతీయసభ సమావేశంలో తమ దేశం తరపున శ్రీ రాథిగ్, మరి ముగ్గురు ప్రతినిధులు పాల్గొన్నారు. వారు ప్రస్తుతం ఇండియాలో పర్యటన జరుపుతున్నారు.

బయూప్రా రాజధానికి ప్రమాదం

11 మైళ్ళ దూరంలో నైజీరియా దళాలు

లాగోస్, ఏప్రిల్ 9— బయూఫ్రాకు చెందిన చివరి కీలక పట్టణం నైజీరియా శతఘ్నుల కాల్పులకు గురి అయ్యే ప్రమాదం వుంది.

బయూఫ్రా రాజధాని యముహియాకు 11 మైళ్ళ దూరంలోవున్న గ్రామాన్ని నైజీరియా అగ్రగామి దళాలు వశపరచుకొన్నాయి.

కొస్తీపూర్ సంఘటనపై న్యాయవిచారణ

లోకసభలో రక్షణమంత్రి స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

కొస్తీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో నిన్న జరిగిన కాల్పులపై దర్యాప్తు చేయడానికి భారత ప్రభుత్వం ఉన్నతాధికారులచే న్యాయవిచారణను ఉత్తర్వు చేయగలదని రక్షణమంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ, ఇంకా పలువురు సభ్యులు సావధాన తీర్మానం తేగా సభ్యులు చేసిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈ విషయంపై తాను హోం మంత్రితోను, ప్రధానితోను చర్చించినట్టు రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

హైకోర్టు న్యాయమూర్తితోగాని లేక వీలైతే మరింత ఉన్నతమైన వ్యక్తితోగాని దర్యాప్తు చేయించగలమని ఆయన హామీ ఇచ్చారు.

చర్చలో పాల్గొన్నసభ్యులందరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రస్తుతం వున్న సంబంధాలపైన, కాల్పుల సంఘటనలపైన కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు చేస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనలను ప్రస్తావించారు.

ఇది చాలా తీవ్రమైన విషయమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గల సంబంధాలకు సంబంధించినదని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు ఏకతాటి దేశంలోని నాయకులందరు సమావేశమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై చర్చలు జరపాలని కూడా అయన సూచించారు.

ఇంత విస్తృత పరిణామం ప్రశ్నకు ఏ ఒక్క మంత్రి సమాధానం చెప్పలేరు గనుక జవాబు చెప్పడానికి ప్రయత్నించవద్దని రక్షణమంత్రిని స్పీకర్ ఆదేశించారు.

ప్రభుత్వ ప్రకటన

కలకత్తా కొస్తీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో నిన్న జరిగిన కాల్పులలో అయిదుగురు మృతి చెందారని నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ హీరేన్ ముఖర్జీ తెచ్చిన సావధాన తీర్మానంపై రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ఒక ప్రకటన చేస్తూ భద్రతాదళాల ఆత్మరక్షణకోసం పదిరౌండ్లు కాల్చారని, అందులో తొమ్మిదిమంది మరణించారని పేర్కొన్నారు.

కాల్పులకు దారితీసిన సంఘటనలకు సంబంధించిన వివరాలను తెలియజేసిన తరువాత రక్షణ కర్మాగారాల డైరెక్టర్ జనరల్ దర్యాప్తు జరిపిస్తున్నారని, రక్షణశాఖ న్యాయస్థానాన్ని నెలకొల్పుతున్నట్టు కూడా శ్రీ మిశ్రా తెలియజేశారు.

నిన్న మధ్యాహ్నం 2-30 గంటలనుంచి ఫ్యాక్టరీ మూసివేశారని, నేడుకూడా మూసివేస్తున్నట్టు అయన పేర్కొన్నారు.

నిన్న సాయంత్రం సుంచి కార్మికులు పనులు వదలి వెళ్ళినట్టు తెలుస్తున్నది.

మృతి చెందిన ప్రతి కార్మికుని కుటుంబానికి వెయ్యిరూపాయలు, గాయపడిన వారికి తలకు 50 రూపాయలు డైరెక్టర్ జనరల్ మంజూరు చేశారు.

కొస్తీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో కాల్పులు

అయిదుగురి మృతి: 14 మందికి గాయాలు

కొస్తీపూర్ ఆయుధ కర్మాగారంలో నిన్న ఉదయం జరిగిన సంఘటనలలో అయిదుగురు మరణించారని, 14 మంది గాయపడ్డారని, వారిలో ఎనిమిది మందికి తూటాదెబ్బలు తగిలాయని పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నిన్న రాత్రి ఇక్కడ విలేకరులతో అన్నారు.

భద్రతాదళాలవారు పది రౌండ్లు కాల్పులు ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ముగ్గురు అస్పత్రిలో మృతి చెందారు. ఒక కళేబరం ఫ్యాక్టరీ స్నానాల గదిలో కన్పించింది.

ఈ కాల్పులకు బాధ్యులైన వారు గుర్తు అధికారులను అరెస్టు చేయమని అదేశాలు ఇచ్చినట్టు కూడా అయన చెప్పారు.

నేపాల్‌లో రైతుల ప్రదర్శనపై పోలీస్ కాల్పులు

ఎనిమిది మంది మరణం

ఖట్మండూ, ఏప్రిల్ 9— పశ్చిమనేపాల్ లోని బైర్వాహాలో కడచిన వారంలో జరిగిన పోలీస్ కాల్పులలో కనీసం ఎనిమిది మంది మరణించారు.

పర్వతం పొడుపుకు వ్యతిరేకంగా రైతులు ప్రదర్శన సందర్భంలో పోలీసులు కాల్పులు జరిపారు. స్థానిక అధికారులపై రైతులు దాడి చేసిన నాలుగు సందర్భాలలో పోలీసులు కాల్పులు జరిపారు.

ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితిపై కొత్త హోం మంత్రి బహదూర్ సింగ్ బైర్వాహా సందర్శించవచ్చు.

త్వరలో జి. పి. కోయిరాలా విడుదల సంభవం

ఖట్మండూ, ఏప్రిల్ 9— బిరాట్‌నగర్ పంచాయతీ సిద్ధంగా 72 లక్షల రూపాయల మేరకు పాన్‌హా చేయడంపట్ల నిరసన సూచకంగా చెలరేగిన ఆందోళన సందర్భంలో అరెస్టు అయిన 53 మందిలో ఇంతవరకు 23 మంది విడుదలైనారు.

ఈ ఆందోళన సందర్భంలో అరెస్టు చేసిన శ్రీ బి. పి. కోయిరాలా సోదరుడు శ్రీ గిరిజాప్రసాద్ కొయిరాలానుకూడా త్వరలోనే విడుదల చేయగలరని ఇక్కడికి చేరిన వార్తలు తెల్పుతున్నాయి.

శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ రిజిస్టర్డు ఆఫీసు

1956 కంపెనీల చట్టంలోని 640 బి సూత్రం ప్రకారం కంపెనీ సభ్యులకు నోటీసు

1969 మార్చి 31 నాటి సమావేశంలో డైరెక్టర్‌బోర్డు ఆమోదించిన ముసాయిదా ఒడంబడికలో ఉటంకించబడినట్టుగా, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన తేదీ లగాయతు అయిదు సంవత్సరాలవరకు హామీదు కానపుడు లేక తగుమాత్రపు లాభాలు లేనపుడు ప్రిఫరెన్సుతోసహా సంవత్సరానికి 50 వేలు తక్కువకాకుండా కంపెనీ మొత్తం లాభాలలో అయిదు శాతం ప్రతిఫలంపైన 1969 ఏప్రిల్ 30 న జరిగే అసాధారణ జనరల్ మీటింగ్‌లో కంపెనీ ఆమోదించినట్టయితే కేంద్రప్రభుత్వం సూచించిన లేక సవరణలకు అనుగుణంగా శ్రీ ఎస్ వి వి. కె సత్యనారాయణరావును కంపెనీ మేనేజింగ్ డైరెక్టరేగా నియమించుటకై కేంద్ర ప్రభుత్వం అనుమతికొరకు 1956 వ సంవత్సరపు కంపెనీల చట్టం 269 వ సూత్రం ప్రకారం దరఖాస్తు చేయుటకు తీర్మానించబడింది.

బోర్డు ఉత్తర్వుతో

(సం) ఎస్. వి. పి. వి. చలపతిరావు.
మేనేజింగ్ డైరెక్టర్.
మద్రాసు, 7 ఏప్రిల్ 1969.

స్విట్జర్‌లాండ్‌లో ప్రేలుడు: 12 మంది మృతి

ఆరాల్, (స్విట్జర్‌లాండ్) ఏప్రిల్ 9— ఇక్కడకు 12 మైళ్ళ దూరంలో వున్న ప్రేలుడు సామగ్రి ఫ్యాక్టరీలో నిన్న ప్రేలుడు సంభవించి 12 మంది మరణించారు.

ప్రేలుడుకు కారణం తెలియరాలేదు.

శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ రిజిస్టర్డు ఆఫీస్

38, వైట్స్‌రోడ్, రాయపేట, మద్రాసు.14.

షేర్‌హోల్డర్లకు నోటీసు

1969 ఏప్రిల్ 30వ తేదీన సాయంత్రం 3 గంటలకు రిజిస్టర్డ్ కార్యాలయం 38, వైట్స్ రోడ్, మద్రాసు—14 లో 1969 ఏప్రిల్ 5 వ తేదీన పేర్కొదగిన వ్యక్తిగతంగా ఇంతకుముందుగానే పంపిన నోటీసు ప్రకారం ఈ క్రింది తీర్మానాన్ని చర్చించుటకు అర్హమైనదో సవరణంతోగాని లేకుండా గాని ఆమోదించుటకు కంపెనీ అసాధారణ జనరల్ మీటింగు జరుగుతుందని నోటీసు ఇందుమూలముగా ఇవ్వడమైనది.

సాధారణ తీర్మానముగా ఆమోదించుటకు:

ఈ సమావేశమునకు హాజరుచేసి అవసరమైన సవరణంతో లేక కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణంతో డైరెక్టరు ప్రతిపాదించిన ముసాయిదా ఒడంబడికతో ప్రతిఫలం లేక ఇతరములకు సంబంధించిన లియమనిబంధనలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన తేదీ లగాయతు అయిదు సంవత్సరాలకు శ్రీ ఎస్. వి. వి. కె. సత్యనారాయణరావును కేంద్ర ప్రభుత్వం ఆమోదించినపక్షంలో కంపెనికి మేనేజింగ్ డైరెక్టరుగా నియమించుటకు తీర్మానించబడింది.

"అవసరమైన సవరణలను కాక కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలను చేర్చుతూ శ్రీ ఎస్. వి. పి. వి. కె. సత్యనారాయణరావుతో చేసుకొన్న ఒడంబడికను కంపెనీ తరపున అమలుచేయుటకు లేక అమలు చేసేటట్టు చూడడానికిగాని డైరెక్టర్లబోర్డుకు అనుమతి ఇచ్చుటకు తీర్మానించబడింది.

బోర్డు ఉత్తర్వుతో

(సం) ఎస్. వి. పి. వి. చలపతిరావు.
మేనేజింగ్ డైరెక్టర్.
మద్రాసు

(1) గమనికలు: అసాధారణ జనరల్ సమావేశానికి హాజరై ఓటు చేయడానికి హక్కు గల ఏ సభ్యుడైనా తనకు బదులుగా హాజరగుటకుగాని లేక ఓటుచేయడానికి గాని హక్కు వున్నది. ప్రతినిధి కంపెనీ సభ్యుడు కానక్కరలేదు. ప్రతినిధుల పాత్రత విధ్యం అవసరార్థకం కావాలంటే సమావేశానికి కనీసం 48 గంటలు తక్కువ కాకుండా ముందుగానే హాజరుకావాలి.

2. అసాధారణ జనరల్ మీటింగ్ నోటీసులతో బాటు 1956 కంపెనీల చట్టం 173 (3) సూత్రంమేరకు కావలసిన వివరణాత్మక స్టేట్‌మెంట్లను షేర్ హోల్డర్లకు పంపబడింది.

తంతి, తపాలా శాఖ

నికిందరాబాద్ వద్ద పి. ఎం. జి క్వార్టర్లు నిర్మించేందుకు ది. 21.4.1969 నకు పిలిచి వేయబడిన అయిటమ్ రేట్ టెండర్లు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్, (ప్ర. అండ్ టి.) హెచ్. నెం. 3.4.829, బరకత్‌పురా, హైదరాబాద్—27 (ఎ.పి.) వారిచే ఆహ్వానించబడినది. అంచనా వ్యయం, రు. 44,500/-. టెండరు పారం ఖరీదు: రు. 5/-. పూర్తి వివరాలకై ది. 9.4.69. ది 16.4.69 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడగలరు.

davp 710 (12) 69.

వెలువడింది

అన్నదాత

వ్యవసాయదారుల సచిత్ర మాసపత్రిక

ఏప్రిల్ సంచిక

అరటిపండ్ల రాజు శ్రీ భాస్కర రాజుపై ప్రత్యేక సచిత్ర వ్యాసం. నూతన వ్యవసాయ పరిశోధన "రామపలక" పరిచయం, ధాన్యం పుడుగు పట్టకుండా నిల్వచేసే విధానాలపై సవివరమైన వ్యాసం, స్ప్రింకర్ పద్ధతి సాగుపై వివరణాత్మక వ్యాసం ఈ సంచికలోని ప్రత్యేక ఆకర్షణలు. ఎరువుగా పశువుల పేడ, కొడవలి—కొతయంత్రం, రాష్ట్రంలో ప్రతి అభివృద్ధి, పశువుల అప్పు బాధ, గొర్రెల పెంపకం, ఇత్యాది వ్యాసాలు. మామూలు శీర్షికలతో, అన్నదాత ఏప్రిల్ సంచిక వెలువడింది. వేడే మీ కాపీ ఏజంటు వద్ద కొనండి. ఏడాది చందా కడితే మీ కాపీ నెల నెలా మీ ఇంటికే వస్తుంది.

విడి ప్రతి ఎల రూపాయి.

సాలుచందా రు. 12/-

కొత్తపల్లి నరసింహమూర్తి ప్యాస్

అన్నదాత

అబిడ్ సెంటర్,
హైదరాబాద్—1.
ఫోన్ : 46626.

Kiron

"ప్రభుత్వ విదేశాంగ విధానంలో మార్పురావాలి"

విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ పద్దులపై లోకసభలో జరిగిన చర్చలో పలువురి సూచన

పాకిస్తాన్‌కు సోవియెట్ యూనియన్ ఆయుధ సహాయం చేయడంపట్ల శ్రీమతి తారకేశ్వరి సిన్హా విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

ప్రభుత్వ విదేశాంగ విధానం గురించి నిన్న లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన చర్చలో పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఇండియా విదేశాంగ విధానంలో లోగడ వున్న స్థిరత్వం కనుపించలేదని, సామ్యవాద వ్యతిరేక వైఖరికి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తరువాత వస్తే చెప్పడం జరిగిందని మితవాద కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ రనేన్ సేన్ విమర్శించారు.

గోవన్ స్వాతంత్ర్యమోదులు శ్రీ మోహన్ రనడే డాక్టర్ మాస్కరెన్హాస్ విషయంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరిని డాక్టర్ సేన్ తీవ్రంగా విమర్శించడం జరిగింది.

కోర్టు సమన్లు జారీచేసిన ఫలితంగా అమెరికన్ ఎంబసీలో ఒకఉద్యోగికి దౌత్య రక్షణను ప్రభుత్వం సమకూర్చినందుకు అయన ప్రభుత్వాన్ని బాగా విమర్శించారు. తూర్పుజర్మనీకి గుర్తింపు విధ్యాలనిఅయన కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, గత నెలలో జరిగిన సినో—సోవియెట్ సంప్రదింపులకు, 1962 లో జరిగిన సినో—సోవియెట్ సంఘర్షణలకు చాలా సామీప్యమున్నట్టు పేర్కొన్నాడు. సోవియెట్ యూనియన్ పై ఆకారణంగా చైనా దాడి చేయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా ఖండించాలని అయన కోరారు.

హిందూమహా సముద్రంలో అమెరికన్, సోవియెట్, ఫ్రెంచ్ యుద్ధనౌకలను విమానగించిన విషయమై ప్రస్తావించి, వాటిని అక్కడ నుంచి తొలగించడానికి వీలుగా సముద్రజలాల పరిధిని సమితి నిర్ణయించాలని అయన కోరారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ వి. విశ్వనాథమేనన్ మాట్లాడుతూ, పొరుగు దేశాలతోగల సరిహద్దు వివాదాలను ఇండియా పరిష్కరించుకొనాలని సూచించాడు. చైనాతో సంప్రతింపులకు ఇండియా ఎల్లప్పుడు సంసిద్ధంగానే వున్నదని ప్రధాని కొంతకాలంక్రితం చేసిన ప్రకటనను అయన హర్షం వెలిబుచ్చారు.

అనేక ఆఫ్రో ఆసియా, లాటిన్—అమెరికా, ఆఫ్రికాదేశాల ప్రజల స్వాతంత్ర్యోద్యమానికి ఇండియా తోడ్పడాలని అయన సూచించారు.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి తారకేశ్వరీ సిన్హా మాట్లాడుతూ, ప్రపంచంలో ఇటీవల ఎన్నోమార్పులు జరుగుతున్నాయని, మారుతున్న ప్రపంచపరిస్థితికి అనుగుణంగా ఇండియా తనవిదేశాంగ విధానాన్ని మార్చుకొనాలని సూచించారు.

సినో—సోవియెట్ సంఘర్షణ ప్రభావం ఇండియాపై కొన్ని విధాలుగా వుండగలదని అన్నారు. అందువల్ల సినో—సోవియెట్ సంఘర్షణలను ఇండియా జాగరూకతతో గమనించాలని అమె కోరారు.

పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయం చేయడం పట్ల అమె తీవ్రంగా విమర్శించారు.

ఇండియా విదేశాంగ విధానాన్ని శ్రీ రాజేశ్ (ఎస్, ఎస్, పి.) నిశితంగా విమర్శించారు.

సోషలిస్టు కార్యక్రమం అమలుకు చర్యలు

శ్రీ సుబ్రహ్మణ్యం సమర్పించిన పత్రానికి 50 మంది కాంగ్రెసు ఎమ్.పి.ల సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

పార్టీ సోషలిస్టు కార్యక్రమానికి సంబంధించి వర్కింగ్ కమిటీకి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమర్పించిన పత్రానికి నిన్న యాభై మంది కాంగ్రెసు ఎం. పి. లు తమ పూర్తి సమర్థనను తెలియచేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సమర్పించిన సోషలిస్టు కార్యక్రమాన్ని వెంటనే ఆమోదించాలని, దానిని అమలు చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకొనాలని వారు కోరారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సమర్పించిన పత్రంలో ముఖ్యమైన అంశాలలో ఒకటైన "అగ్ర వాణిజ్య బ్యాంకులు జాతీయకరణ" అంశాన్ని ఈ సందర్భంగా ఈ యాభై మంది కాంగ్రెసు ఎం.పి.లు తమ ప్రకటనలో ప్రస్తావించడం జరిగింది.

శ్రీ సుబ్రహ్మణ్యం సిఫారసు చేసిన ప్యూహాలనిని ఈ అంశం ప్రాతిపదికగా వారు పేర్కొన్నారు.

జాతీయం చేయకుండా బ్యాంకుల పై సామాజిక అజమాయిషీ సాధ్యంకాదని కొందరు మెల్లమెల్లగా అభిప్రాయపడుతున్నట్టు సభ్యులు వివరించారు.

మునిసిపల్ ఆఫీస్ ఫైళ్ళు దగ్ధం

పశ్చిమబెంగాల్‌లో కమ్యూనిస్టుల చర్య

బెరంపోర్ (పశ్చిమబెంగాల్) ఏప్రిల్ 9— స్థానిక కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ అనిమేష్ గోస్వామి, మరివందమంది ఇతరులు నిన్న సాయిక మునిసిపల్ కార్యాలయంలో ప్రవేశించి అయిదు అంతస్తుల రికార్డులను దగ్ధం చేశారు.

సాయుధులైనవారు కార్యాలయంలోకి బలవంతంగా ప్రవేశించారు.

ఈ అర్థిక సంవత్సరం నుంచి ముడిపన్ పన్నులు పెంచినందుకు నిరసనగా వారు ఈ పని చేసినట్టు చెప్పబడుతున్నది.

హుగ్లీ జిల్లాలో కమ్యూనిస్టుల అనుకూల విద్యార్థి సంఘానికి చెందిన వందమంది యువకులు మొన్న బలవంతంగా ఎస్.ఎం.డి.ఓ కార్యాలయంలో ప్రవేశించి రాత్రి కళాశాల ప్రారంభించాలని కోరారు. కొన్ని పాఠశాలల మేనేజింగ్ కమిటీలను మార్చాలనికూడా వారు కోరారు.

ఈ సందర్భంగా ఒక యువకుణ్ణి అరెస్టు చేశారు.

12 మంది బర్మా కమ్యూనిస్టు వలంటీర్ల ఇండియా ప్రవేశం

ఇంఫాల్, ఏప్రిల్ 9— చైనాలో గెరిల్లా యుద్ధంలో శిక్షణపొంది వచ్చిన నాగ విద్రోహులతోపాటు బర్మా కమ్యూనిస్టు వలంటీర్లు 12 మంది గెరిల్లా యుద్ధంలో శిక్షణపొందే నిమిత్తం నాగభూమిలోనికి ప్రవేశించినట్టు తెలుస్తున్నది.

అటువంటి వలంటీర్ ఒకరు పాకిస్తాన్ జాతీయులితోపాటు ఇటీవల పట్టుబడ్డారు. మిగిలినవారు ఇండియా, బర్మా సరిహద్దులలో ఎక్కడో వుండి వుంటారని భావిస్తున్నారు. వారి కోసం గాలిస్తున్నారు.

చిట్ వెండరు నోటీసు

నం. 940/ఎం 26—3—69

దిగువచూపిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి విడివిడిగా సీల్డుటెండరు ఎస్. ఎస్. ఫారములో సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి., టి.బి.పి.హెచ్ ఎల్ సి. సర్కిల్ అనంతపూర్ వారిచే 28—4—69 మ. 3—00 గం. వరకు కొరడమైనది.

వ. నం.	పనివివరణ	దరావతు సొమ్ము డిపాజిటు	టెండరు షెడ్యూల్సుఖరీదు	టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు తీసుకొను కడిపటి తేదీ	షెడ్యూల్సు దిగువలేకి సుంచి సప్లయి	పూర్తిచేయవలసిన గడువు
1.	గుంతకల్ బ్రాంచి కెనాల్ కే. ఎం. 17_250 వద్ద (మై 10_5_590) స్లిప్‌నిర్మాణము	రూ 1,000	రూ 20_00	17.4.69	21.4.69	12 నెలలు
2.	గుంతకల్ బ్రాంచి కెనాల్ కే.ఎం. 18_096 వద్ద (మై 11.1.632) అండర్ టనల్ నిర్మాణము	2,450	20_00	17.4.69	21.4.69	12 నెలలు
3.	గుంతకల్ బ్రాంచి కెనాల్ కే.ఎం. 19_957 వద్ద ఎం. (12_3_140) అండర్ టన్నెల్ నిర్మాణము	2,500	20_00	17.4.69	21.4.69	12 నెలలు
4.	గుంతకల్ బ్రాంచి కెనాల్ కే ఎం. 21_121 వద్ద (ఎం.13_1_0) అండర్ టనల్ నిర్మాణము	1,300	20_00	17.4.69	21.4.69	12 నెలలు
5.	గుంతకల్ బ్రాంచికెనాలు కే.ఎం. 23_234 వద్ద (ఎం 143_330) అండర్ టనల్ నిర్మాణము	2,400	20_00	17.4.69	21.4.69	12 నెలలు
6.	గుంతకల్ బ్రాంచికెనాలు కే.ఎం. 24_584 వద్ద (మై 16_4_100) అండర్ టనల్ నిర్మాణం	4,560	20_00	17.4.69	21.4.69	12 నెలలు
7.	అలూరు సబ్‌బ్రాంచి కెనాలు కే. ఎం 14_530 వద్ద జెల్లూన్ వంక మీద ఒక అక్విడక్టు నిర్మాణం	3,475	20_00	17.4.69	21.4.69	12 నెలలు

2. టెండరు 28_4_69 మ. 3_15 గం. నుంచి హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షమున తెరవడమగును.

3. టెండర్లు నిర్ణీత ఫారములో వుండవలెను. సదరు ఫారములు దరఖాస్తుమీద పొందవచ్చును. ఇందుమూలాన టెండరు ఫారం ఖరీదు నగదుగా చెల్లించవలెను. లేదా "పి.డబ్ల్యు 3 ఇతర రెమిటెన్సులు" పద్దుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి., హెచ్. ఎల్.సి. లోకలైజేషన్ డివిజన్, అనంతపూర్ జమకు పైనతెలిపిన కాలములో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. టి.బి.పి. హెచ్.ఎల్.సి. సర్కిల్, అనంతపూర్ అధీనపద్ధ చెల్లించి సదరు రసీదును చూపించవలెను. టెండరు దాఖలుపెట్టు ఖరీదు ఎటి పరిస్థితులలోను వాపసు చేయరు.

4. పైన తెలిపిన దరావతుసొమ్ము "రెవిన్యూ డిపాజిట్టు" హెడ్ క్రింద చెల్లించిన ప్రూఫరు ఎలాను టెండరుతో జతపరచవలెను. టెండరుదారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి హెచ్ ఎల్.సి. లోకలైజేషన్ డివిజన్, అనంతపూర్ వేర డిమాండ్ డ్రాఫ్ట్ కూడ జతపరచవచ్చును.

5. టెండరుదారు టెండరుకు ఇనీషియేటింగ్ సర్టిఫికేషన్ సర్టిఫికెట్టు జతపరచవలెను. లేనిచోట టెండర్లను నిరాకరించవచ్చును.

6. ఎటువంటి కారణములు తెలుపకుండనే టెండర్లను పాక్షికంగాగాని, పూర్తిగాగాని నిరాకరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీరుకు హక్కుకలదు.

(సం) పి. ఆర్. గోపాలకృష్ణ రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్.
పి. డబ్ల్యు.డి టి.బి.పి., హెచ్ ఎల్.సి. సర్కిల్, అనంతపూర్.

పెదయాదర గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. No. 25/69 D. 7-4-69

కృష్ణాజిల్లా దివి తాలూకా పెదయాదర గ్రామ పంచాయితీ పరిధిలో యీ గువ తెలియపరచిన పనులు చేయుటకు సీలు టెండరులు ది. 14_4_69 తేదీ సోమవారము సాయంకాలం 4_00 వరకు యీ దిగువ సంతకం చేసిన వారిచేగాని లేక వారిచే అనుమతి పొందినవారిచే గాని తీసుకొనబడును. పదవ టెండర్లు అదే రోజున సాయంత్రం 4_30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమందు తెరవబడును. ప్రతిటెండరుదారు ఈ దిగువ షెడ్యూలులో తెలియపరచిన దరావతు చెల్లించి సదరు రసీదును టెండరుతోపాటు దాఖలు చేయవలెను. దరావతు చెల్లించని మరియు సకాలములో చేరని టెండరు అంగీకరింపబడవు. యితర వివరములు ఆఫీసు పని చేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన దరావతు
1.	పెదయాదర పంచాయితీ పరిధిలోని వాడపాలెంలోని మంచినీటి చెరువుకు త్రవ్వకము రిటెటు మెంటు మరియు మెటు కట్టుట	రూ. 5,000/-	రూ. 250/-
2.	పెదయాదర పంచాయితీ పరిధిలో గల చెంకట దుర్గాంబపురములోని మంచినీటి చెరువు త్రవ్వకము మరియు మరామతు చేయుట	రూ. 500/-	రూ. 25/-
3.	పెదయాదరలోని మంచినీటి చెరువులోని నీరు తోడించుట	Diameter or Pipe & Rateper Hour	

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

రాష్ట్రాలకు కేంద్రం ఆహార ధాన్యాల సప్లయి తగ్గుదల

1968-69 వార్షిక నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— కేంద్రం నుంచి రాష్ట్రాలకు లభించే ఆహార ధాన్యాల సప్లయి 1967 లో 100.8 లక్షల టన్నుల నుంచి 1968 లో 76.2 లక్షల టన్నులకు తగ్గిపోయాయి.

ఈ విషయం 1968-69 వ సంవత్సరపు ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ వార్షిక నివేదికలో వెల్లడైంది.

క్రిందటి సంవత్సరం మార్కెట్‌లో ఆహార ధాన్యాలు పుష్కలంగా లభించి, ధరలలో తగ్గుదల వున్న కారణంగా ప్రభుత్వ యంత్రాంగం ద్వారా వాటిని సప్లయి చేయవలసిన అవసరం కొంతవరకు తగ్గినప్పటికీ ఈ విషయం వివరిస్తున్నది.

ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పరవరా అయిన ఆహార ధాన్యాలు 1967లో 132 లక్షల టన్నులు వుండగా, అవి 1968లో [illegible] లక్షల టన్నులకు తగ్గిపోయాయి.

కాగా, 1968 లో ఆహార ధాన్యాల పేకరణ మున్నెన్నడు లేనంత హెచ్చుగా జరిగింది. దాదాపు 70 లక్షల ఆహార ధాన్యాలు దేశంలో పేకరించబడ్డాయి. అవి క్రిందటి ఏడాదిలో పేకరించిన మొత్తం కంటె ఇరవై లక్షల టన్నులు అధికం.

అమోస్‌ను తక్షణమే విడుదల చేయాలి

మేడ్చల్ తెలంగాణా ఎన్. జి. ఓల విజ్ఞప్తి

మేడ్చల్, ఏప్రిల్ 8— తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. అమోస్‌ను నిష్కారణంగా అరెస్టు చేసినందుకు మేడ్చల్ తెలంగాణా ఉద్యోగుల కార్యవర్గం ఇటీవల సమావేశమై తీవ్రంగా విరసించింది.

ఒక ప్రక్క హక్కులను అమలు చేస్తా మంటూ, మరొక చెంప తెలంగాణా వారి న్యాయమైన హక్కులను అణచివేయాలన్న దుష్ట ప్రయత్నాలకు కలవని ఈ చర్య విడ్డూరమైనదని ఈ కార్యవర్గం అభిప్రాయపడింది.

మిల్క్ కమిషనర్‌గా [illegible] ఉపశమీనరెడ్డి

[illegible] అధ్యక్షత వున్నదా[illegible] అంధ్ర[illegible] కమిషనర్‌గా డాక్టర్ డి. సంజీవరెడ్డి నియమించబడ్డారు. శ్రీ సంజీవ రెడ్డి ఏప్రిల్ అయిదవ తేదీన బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరుజిల్లాలో ఒక వ్యవసాయదారుని కుటుంబంలో జన్మించిన శ్రీ సంజీవరెడ్డి వినయంతో మిల్క్ కమిషనర్ పోస్టు స్పెషలిస్టుగాను, అసిస్టెంట్ కాటిల్ డెవలప్‌మెంటు బ్రాంచి డిప్యూటీ డైరెక్టరుగాను పనిచేశారు. పెక్కు విదేశాల పర్యటించి, అక్కడి పాల పరవరా పద్ధతులను, పాడి పరిశ్రమను ఆయన పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెక్కు పాల పరవరా పద్ధతులను ఆయనే రూపొందించారు.

దానాంగ్ వద్ద ఉత్తరవియత్నాం సైనిక స్థావరం

అమెరికన్ దళాలచే ధ్వంసం

సైగాన్, ఏప్రిల్ 9— దానాంగ్ అమెరికన్ సైనిక స్థావరానికి దక్షిణంగా 10 మైళ్ల దూరంలో ఉత్తరవియత్నాం దళాల స్థావరం వున్నట్టు నిన్న కనుగొన్నారు.

ఈ సందర్భంలో జరిగిన పోరాటంలో 80 మంది ఉత్తరవియత్నాం సైనికులు మరణించారు

సైగాన్‌లో కూడా వియత్కాంగ్ దళాలకు చెందిన ముందుగుండు సామాగ్రిని పోలీసులు పట్టుకొన్నారు.

చెక్ కమ్యూనిస్టు అధికారి ఆత్మాహుతి యత్నం

ప్రాగ్, ఏప్రిల్ 9— ఎల్బను మెరావియా లోని జిహ్లావాకు చెందిన కమ్యూనిస్టు పార్టీ కమిటీ సభ్యుడు శనివారం నాడు ఆత్మాహుతికి ప్రయత్నించాడు. అయన వేడు ప్రాణాలు అని విశ్వసనీయ వర్గాల ద్వారా వెలడయింది

రాజీనామా కారణాల దృష్ట్యా ఆత్మాహుతికి ప్రయత్నించినట్టు చెప్పబడు తున్నది. అయన ఎరిస్థితి ప్రమాదకరంగా వుంది.

రుమేనియా విదేశాంగ మంత్రితో కోసిగిన్ భేటి

మాస్కో, ఏప్రిల్ 9— సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ నేడు రుమేనియా విదేశాంగమంత్రి కార్నీలియూ నెస్కూను వేడు కలుసుకున్నారు.

"టాస్" ఈ విషయమై ఒక ప్రకటన జేసింది. కాని సమావేశం వివరాలను తెలియ జేయలేదు.

"దేశాన్ని మరిన్ని రాష్ట్రాలుగా విభజించడం ప్రభుత్వ విధానంకాదు"

లోకసభలో శ్రీ చావన్ స్పష్టీకరణ

శ్రీ బ్రహ్మానందరెడ్డికంటె రాష్ట్ర సమైక్యత ముఖ్యమైనదని శ్రీ బాజ్‌పాయ్ ఉద్ఘాటన

తెలంగాణా పరిస్థితి పరిశీలనకు పార్లమెంటరీ కమిటీని నియమించాలన్న తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— తెలంగాణా పరిస్థితిపై గురువారంనాడు ఉన్నత స్థాయి సమావేశం జరగడానికి ముందుగా రేపు ప్రతిపక్షనాయకులతో ప్రధాని సంప్రతించగలరని హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోకసభలో ప్రకటించారు.

తెలంగాణా పరిస్థితి పరిశీలనకు పార్లమెంటరీ కమిటీని నియమించాలని కోరుతూ శ్రీ బాజ్‌పాయ్ ప్రతిపాదించిన తీర్మానంపై ప్రసంగిస్తూ దేశాన్ని మరిన్ని రాష్ట్రాలుగా విభజించడం ప్రభుత్వ విధానం కాదని ఆయన స్పష్టంచేశారు.

ఈ సమస్యపై ఏకాభిప్రాయ సాధన ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాల సలహాలను, సహకారాన్ని ప్రభుత్వం కోరుతున్నదని శ్రీ చావన్ స్పష్టంచేశారు.

తెలంగాణా పరిస్థితిని పరిశీలించడానికి పార్లమెంటరీ కమిటీని నియమించాలని కోరుతూ జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకొంటూ శ్రీ చావన్ పై ప్రకటన చేశారు.

శ్రీ చావన్ విజ్ఞప్తి తర్వాత తీర్మానాన్ని ఉపసంహరించుకొనడానికి బాజ్‌పాయికి సభవారు అనుమతి నిచ్చారు.

తెలంగాణా పరిస్థితిపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులందరూ సమైక్యాన్ని గురించి వక్కాణించడం, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలన్న సూచనను వ్యతిరేకించడం హర్షదాయకమని శ్రీ చావన్ అన్నారు.

దేశాన్ని మరిన్ని రాష్ట్రాలుగా విభజించడం ప్రభుత్వ విధానంకాదని ఆయన అన్నారు. అయితే అదే సమయంలో ప్రాంతీయ అసమానతలపట్ల ప్రభుత్వం [illegible] పరిపాలకులు వారి సమస్యలను పార్లమెంటులో అవగాహనలో పరిష్కరించాలని శ్రీ చావన్ చెప్పారు.

పరిస్థితిని పరిశీలించడానికి కమిటీ నియమించే విషయం పార్లమెంటు కు సంబంధించినదనీ, దీన్ని ఎవరూ తోసిపుచ్చలేరని హోంమంత్రి స్పష్టంచేశారు. సర్వపక్షాల పార్లమెంటరీ ప్రతినిధివర్గాన్ని పంపడాన్ని గురించి చెబుతూ, అయితే అటి కమిటీవల్ల ప్రయోజనం వుంటుందా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో పార్లమెంటరీ కమిటీ నియామకం వల్ల తెలంగాణా సమస్య పరిష్కారం కాక పోవచ్చునని తాను అభిప్రాయపడుతున్నట్టు ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినందువల్ల పార్లమెంటరీ కమిటీ నియామకం విషయంలో తాను తన వైఖరి మార్చుకొనలేదని శ్రీ చావన్ స్పష్టం చేశారు.

శ్రీ బాజ్‌పాయ్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకొనడానికి ముందు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు గురువారం నాడు ప్రధాని ఇరిపి చర్చలలో శ్రీ సంజీవ రెడ్డిని చేర్చరాదని కోరారు.

తెలంగాణా సమస్యపై ఆయన అభిప్రాయాలను తెలుసుకొనాలని భావించిన పక్షంలో విడిగా ఆయనతో చర్చలు జరపాలని శ్రీ బాజ్‌పాయ్ కోరారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డికంటె రాష్ట్ర సమైక్యత ప్రధానం

ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డిని వుండాలనుకొనడంకంటె ఆంధ్రప్రదేశ్ సమైక్యాన్ని కాపాడడం ముఖ్యమని జనసంఘం నాయకుడు ఉద్ఘాటించారు.

చర్చ సందర్భంలో పార్లమెంటరీ కమిటీ విధానాన్ని కాంగ్రెసు సభ్యులు వ్యతిరేకించారు.

సభలో ఏకాభిప్రాయం వుంటే కమిటీ విషయంలో అదు పట్టుబట్టబోమని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి చెప్పారు.

డి. ఎం. కె. తప్ప మిగిలిన ప్రతిపక్ష సభ్యులందరూ శ్రీ బాజ్‌పాయ్ తీర్మానాన్ని బలపరిచారు.

ఆంధ్ర కాంగ్రెసు సభ్యుల వ్యతిరేకత

పార్లమెంటరీ కమిటీని నియమించాలన్న సూచనను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెసు సభ్యులు వ్యతిరేకించారు.

శ్రీ బాజ్‌పాయ్ సూచించినట్టు పార్లమెంటరీ కమిటీని నియమించడం వల్ల జరగబోదని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

కేంద్ర ప్రభుత్వం భిన్నమైన విధానాలు గైకొనక పోయినందువల్లనే తెలంగాణా ఆందోళన ప్రారంభమైనదన్న అభిప్రాయాన్ని ఆదార్య కృపలానీ వ్యక్తం చేశారు.

శ్రీ చావన్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, పలువురు తెలంగాణా సమస్య చర్చకు రావడం ఇది వాళ్లపసారి అని అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ; అయినప్పటికీ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంకా రాజీనామా చేయలేదు.

శ్రీ చావన్; ఈ చర్చల లక్ష్యం అదే అయితే చర్చలు విఫలమైనట్టే.

తెలంగాణా విషయంలో అందరికీ ఆమోదయోగ్యమైన పథకాన్ని రూపొందించాలని ప్రభుత్వం కోరుతున్నదని ఆయన అన్నారు. అంటే దాని అర్థం ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలను తోసి పుచ్చడంలేదని ఆయన అన్నారు. ఉన్నత స్థాయి సమావేశానికి ముందు ప్రతిపక్ష నాయకులలో చర్చించాలని ప్రభుత్వం విర్ణయించినట్టు ఆయన తెలియజేశారు.

ప్రతిపక్ష నాయకుల సహకారాన్ని పొందాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు.

పార్టీ రాజకీయాలలోకి శ్రీ సంజీవ రెడ్డిని ఇరికించడానికి పదవ తేదీన చర్చలకు ఆయనను ఆహ్వానించారన్న వార్తలను శ్రీ చావన్ ఖండించారు.

"శ్రీ సంజీవరెడ్డిని స్పీకర్‌గానూ, కాంగ్రెస్‌వాదిగా గాని పదవ తేదీ చర్చలకు ఆహ్వానించలేదు. ఆయన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాబట్టి, ఆ సమస్య గురించి తెలుసుకోవచ్చునని ఆహ్వానించాను. ఆంధ్ర, తెలంగాణా నాయకులు మధ్య జరిగిన సమావేశం ఫలితాలు ఒప్పందంపై సంతకాలు చేసిన వారిలో ఆయన ఒకరు. అందువల్ల ఆ సమస్యను గురించి ఆయనకు తెలుసు. అంతేకాకుండా ఆంధ్ర, తెలంగాణాకు సంబంధించినంతవరకు శ్రీ సంజీవరెడ్డికి విశిష్టస్థానం వున్నది. ఆయన సలహా పొందడం వల్ల లాభం వుండగలదని అనుకుంటున్నాము" అని శ్రీ చావన్ వివరించారు.

"బ్రహ్మానందరెడ్డి వైదొలగాలి"

రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడడంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి విఫలురైనారని, అందువల్ల ఆయన తన పదవినుంచి వైదొలగాలని వ్యతిరేక పార్టీ సభ్యుడు శ్రీ సి. సి. దేశాయి సూచించారు.

ముఖ్యమంత్రి రాజీనామా చేయాలన్న సూచనతో శ్రీ ఎం. తిరుమలరావు (కాంగ్రెస్) ఏకీభవించలేదు. రాష్ట్రపతి ఆనాలో శ్రీ బ్రహ్మానందరెడ్డికి మెజారిటీ కలదని ఆయన అన్నారు.

కటక్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఒరిస్సా ముఖ్యమంత్రి ఎందుకు రాజీనామా చేయలేదు అని ఆయన ప్రశ్నించారు.

పరిపాలన పరిష్కారానికి ప్రధాని, హోంమంత్రి చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ఏప్రిల్ 10 వ తేదీ సమావేశం తర్వాత విస్తృత ప్రాతిపదికపై సమావేశంజరగాలని ఆయన అన్నారు. పదవ తేదీ సమావేశం జయప్రదం కాగల మార్గాలను కనుగొనవలసి వున్నదని ఆయన అన్నారు.

శ్రీ వెంకట సుబ్బయ్య సూచన

సుప్రీంకోర్టు తీర్పును గురించి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించాలని శ్రీ సి. వెంకట సుబ్బయ్య (కాంగ్రెసు) అన్నారు. పెద్దమనుషుల ఒప్పందంక్రింద తెలంగాణా ప్రజలకిచ్చిన రక్షణల అమలు విషయమై వారితో విశ్వాసం కలిగించడానికి తగిన చర్యలు గైకొనాలని కూడా ఆయన సూచించారు.

ఈ సమస్యను ఏ పద్ధతిలో పరిష్కరించాలన్న విషయాన్ని ప్రధాని, హోంమంత్రులను విడివిడివ్వాలని ఆయన చెప్పారు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, హోంమంత్రి తెలంగాణా సందర్శించి వారితో విశ్వాసాన్ని పెంపొందించాలని శ్రీ వెంకట సుబ్బయ్య కోరారు.

ప్రధానితో శ్రీ కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— తెలంగాణా సమస్యను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో కాంగ్రెసుపార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చర్చించినట్టు తెలుస్తున్నది.

పీఠ ప్రధానంగా పదవ తేదీన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశానికి సంబంధించిన విషయాలను చర్చించినట్టు తెలుస్తున్నది.

కేంద్ర నాయకులు రెండు ప్రధాన సమస్యలపై స్పష్టమైన నిర్ధారణలను పచ్చినట్టు అధికార వర్గాలవారు చెబుతున్నారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకుగాని, ముఖ్యమంత్రి పదవి నుంచి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని తొలగించడానికి గాని కేంద్ర నాయకులు సమ్మతంగా లేరని అనుకొంటున్నారు.

పదవ తేదీన ఢిల్లీలో జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో తెలంగాణా ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు చట్టబద్ధమైన ఏర్పాటుతోపాటు తగు చర్యలను గురించి మాత్రమే ప్రధానంగా చర్చించగలరని అనుకుంటున్నారు.

నేడిక్కడకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు ప్రధానితో చర్చలు జరపవచ్చు.

ప్రతిపక్ష నాయకులకు ప్రధాని ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8— తెలంగాణా పరిస్థితిని గురించి చర్చించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 12 మంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు.

ఈ క్రింది నాయకులకు ప్రధాని ఆహ్వానాలు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య అందజేశారు.

ఆచార్య రంగా (స్వతంత్ర), శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ (జనసంఘం) కె. అందమోకన్ (డి.ఎం.కె.), శ్రీ రాదిరాయ్ ఎస్. ఎస్. పి.), శ్రీ ఎస్. ఎ. డాంగే (కమ్యూనిస్టు) ఎ. కె. గోపాలన్ (మార్క్సిస్టు) ఎస్. ఎస్. డ్రిపేది (పి. ఎస్. పి.), ఫ్రాంక్ అంథోని, ఎస్. సి. జటీ, ప్రకాశ్ వీరభద్ర, ఆదార్య కృపలానీ, తెన్నేటి విశ్వనాథం (ఇండిపెండెంటు).

సనత్‌నగర్ వద్ద ఆర్.టి.సి. బస్సుకు నిప్పు

[1 వ పేజీ తరువాయి]

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని రాజభవనం వద్ద ధరణ జరిపిన 19 మంది జనసంఘం కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. జనసంఘం డివిజనల్ ఆర్గనైజరు శ్రీ కె. కృష్ణమోహన్‌రావు ఈ బృందానికి నాయకత్వం వహించారు.

శ్రీ అచ్యుతరెడ్డి అరెస్టు

ప్రాంతీయ సంఘం మాజీ చైర్మన్ శ్రీ కె. అచ్యుతరెడ్డి (ఎం.ఎల్.ఎ.) నాయకత్వాన మరొక రెండు బృందాలవారు సత్యాగ్రహం జరిపారు. ఈ రెండు బృందాలను, శ్రీ అచ్యుతరెడ్డిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

నేడు హైదరాబాద్‌లో కొందరు దాదాపు లతోపాటు మొత్తం 300 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నవారిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

సికిందరాబాద్‌లో తెలంగాణా ప్రజా సమితి చైర్మన్, ప్రముఖ సి.ఎస్.పి. నాయకులు శ్రీ ఎస్. వి. గిరిని, మరొక 50మందిని పోలీసులు అరెస్టు చేశారు.

సుల్తాన్ బజార్‌లోను, సెక్రటేరియట్ వద్దకూడా సత్యాగ్రహం జరిగింది.

ప్రత్యేక తెలంగాణాను కోరుతూ ప్రముఖ కాంగ్రెసు శాసనసభ్యులు బహిరంగంగా ఉద్యమంలో పాల్గొనడం ఇదే ప్రథమం.

సెక్రటేరియట్ వద్ద నేటి మధ్యాహ్నం వరకు రెండు బృందాలుగా దాదాపు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

దాదాపు కాంగ్రెస్ పతాకాలను చేతబూని ప్రత్యేక తెలంగాణా కావాలని, "సి. ఎం. డౌన్ డౌన్" "ఆంధ్రులు వెనుకకుపోవాలి" "చెంచాగిరి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.

విద్యార్థులను అరెస్టు చేయడంలో పోలీసులకు కొంత ఇబ్బందికలిగింది. ముందుగా సత్యాగ్రహం చేసిన బృందం నినాదాలు ఇచ్చిన తదుపరి పోలీస్ వేన్‌లో ఎక్కాడు.

అయితే, రెండవ బృందం మాత్రం ఇందుకు భిన్నంగా సెక్రటేరియట్ ముందు కూర్చున్నారు. అరెస్టు చేయమని, వ్యాన్‌లో ఎక్కవలసిందని పోలీసు అధికారులు కోరినప్పటికీ వారు వినలేదు చివరకు మహిళా పోలీసులు రావలసి వచ్చింది. అప్పుడు మాత్రమే ఈ బృందం వారు పోలీసు వాన్‌లో ఎక్కారు. ఈ బృందానికి రిటైర్డు చీఫ్ ఇంజనీర్ మేజర్ రంగస్వామి నాయకత్వం వహించారు. ఇంతకు పూర్వం 15 మంది స్కూలు విద్యార్థులు సత్యాగ్రహం చేశారు.

అయిదుగురు న్యాయవాదులు తమ కోర్టు దుస్తులనుధరించి అదిక్స్‌లో అరెస్టు అయ్యారు.

భువనగిరిలో 48 మంది అరెస్టు

భువనగిరిలో 48 మంది సత్యాగ్రహులను అరెస్టు చేసినట్టు ప్రజాసమితి వర్గాలవారు అన్నారు. అరెస్టుకుముందు పోలీసులు లాఠీ ఛార్జి చేశారని సమితి ప్రతినిధి ఆరోపించారు.

సంగారెడ్డిలో పదిమంది అరెస్టు

మెదక్ జిల్లా సంగారెడ్డిలో పది మందిని అరెస్టు చేశారు. సత్యాగ్రహుల బృందానికి మునిసిపల్ చైర్మన్ అగమయ్య నాయకత్వం వహించారు.

సమితి ప్రెసిడెంట్ అరెస్టు

సంగారెడ్డిలో అరెస్టు అయినవారిలో సమితి అధ్యక్షులు శ్రీ పరన్న కూడా వున్నారు.

అరెస్టుకు ముందు సత్యాగ్రహుల ఊరేగింపు జరిగింది.

అరెస్టు అయిన వారిలో వర్తకుల సంఘం, ట్రాన్స్‌పోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూడా వున్నారు.

సదాశివపేటలో 11 మంది అరెస్టు

మెదక్ జిల్లా సదాశివపేటలో మునిసిపల్ కౌన్సిలరు శ్రీ బస్వరాజ్ నాయక్ సహా 11 మంది అరెస్టు అయ్యారు.

అరెస్టు అయిన వారిలో శ్రీ సంగయ్య, చంద్రశేఖర్ కూడా వున్నారు.

సంగారెడ్డి, సదాశివపేట, జోగిపేటలలో పూర్తి హరాళ్ జరిగింది. సత్యాగ్రహం వారం రోజులపాటు కొనసాగుతుంది

హైదరాబాద్‌లో కొన్ని మార్గాలలో బస్సుల ఉపసంహరణ

హైదరాబాద్‌లో కొన్ని మార్గాలలో రవాణా కార్పొరేషన్ బస్సులను ఉపసంహరించారు.

నేటి ఉదయం కొన్ని బస్సులపై రాళ్ళు దువ్విన సంఘటనల దృష్ట్యా అధికారులు ఈ చర్య గైకొన్నారు.

సనత్‌నగర్ వద్ద బస్సుకు నిప్పు

పారిశ్రామిక ప్రాంతమైన సనత్‌నగర్ వద్ద ఒక బస్సుకు నిప్పు పెట్టారు. సుల్తాన్ బజార్‌లో మరొక బస్సుపై రాళ్ళు దువ్వారు.

బస్సులను ఉపసంహరించడంతో తమ తమ కార్యాలయాలకు వెళ్ళవలసివున్న వేలాది ఉద్యోగస్తులు ఇబ్బందులకు గురైనారు. వీరిలో హెచ్చుమంది తమ కార్యాలయాలకు కాలినడక వెళ్ళారు. రిక్షాలు, టాక్సీలు, ఆటోరిక్షాలు గిరాకీ పెరిగింది.

సెక్రటేరియట్‌తో సహా పెద్ద కార్యాలయాలలో హాజరయిన ఉద్యోగుల సంఖ్య తక్కువగావుంది.

గద్వాల్‌లో పోలీసు కాల్పులు

మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్‌లో ప్రదర్శకులపై పోలీసులు జరిపిన కాల్పులలో ఒకరు మరణించారని తెలియవచ్చింది.

పది లారీలలో అరెస్టు అయిన వారు కోర్టుకు హాజరు

నేటి మధ్యాహ్నానికి దాదాపు పది లారీలలో అరెస్టు అయిన సత్యాగ్రహులను కోర్టుకు హాజరు పెట్టారు.

ఇన్ని వందలమంది సత్యాగ్రహులను కోర్టుహాలులో ఉంచడం సాధ్యపడలేదు. అందుచేత వారిని లారీలలో నుంచి దించకుండానే కోర్టు కాంపౌండులో నిలబెట్టారు. వీరందరికీ తిండి పెట్టడంఆలస్యం అయింది. మంచి నీరు కూడా పరిగి ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. జరెక్టరేట్ సీస్లు అందివలసివచ్చింది. "జై తెలంగాణా" నినాదం కోర్టు ఆవరణలో మారు మ్రోగింది.

నేటి మధ్యాహ్నం వరకు పది లారీలలో సత్యాగ్రహులను కోర్టుకు హాజరుపరచగా, మరొక పది లారీలకు సరిపోయే సత్యాగ్రహులు పోలీసు కంట్రోల్ రూములో నిలబడే వున్నారు.

ఇదే విధంగా పాయంత్రం వరకు సత్యాగ్రహుల బృందాలు వస్తునుండగా ఇంత మందిని ఎక్కడ వుంచాలనే సమస్య ఎదురైనందువల్ల పరిస్థితి సరిగా పరిష్కారం కాగలదో పోలీసు అధికారులకు అర్థం కావడంలేదు.

హైదరాబాద్, సికిందరాబాద్‌లలో పోలీస్ స్టేషనులు, కోర్టులు సత్యాగ్రహులతో కిక్కిరిసి పోయాయి.

"జై తెలంగాణా", "సి. ఎం. డౌన్ డౌన్" "పోలీసు జులుం నశించాలి" అంటూ నినాదాలు ప్రతిధ్వనించాయి.

న్యాయవాదులు, డాక్టర్లు, పెద్దకుటుంబాల నుంచి వచ్చిన వారు పేదవాళ్ళు, గుమస్తాలు, రాజకీయ నాయకులు, సంఘ సేవకులు, బట్టబజ్జలుగా సత్యాగ్రహులో పాల్గొన్నారు.

చిన్న చిన్న స్కూల్ పిల్లలు నగరం నుంచి దైరయిన చీఫ్ ఇంజనీర్ వరకు ఎంతో ఉత్సాహంతో చెప్పలేని ఆవేశంతో "జై తెలంగాణా" అంటూ తరలి వచ్చారు.

దాదాపు సత్యాగ్రహబృందంతో ప్రముఖ రాజకీయ నాయకులు మజుమదారాలు పోలీస్ అధికారుల సమక్షాలకు ఉన్నారు.

ఇంట నగరాలలో చాలాభాగం దుకాణాలు మూసివేసి ఉన్నాయి.

నగరం ప్రశాంతంగా వుంది.

సత్యాగ్రహులకు శిక్షలు

నేడు అరెస్టు అయిన సత్యాగ్రహులలో కొందరికి వారం రోజులు, మరికొందరికి నాలుగు రోజుల శిక్ష విధించారు.

సత్యాగ్రహ సంరంభం

నేటి తెల్లవారుఝామున నుంచి నగరంలో సత్యాగ్రహ సంరంభ ప్రారంభమయింది.

ఆంధ్ర బాంబే కౌన్సిలర్ కట్టుదిట్టాలు మరింత గట్టిగా జరిగాయి.

నేటి ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటలవరకు ఆర్. టి. సి. బస్సులను నిలుపుదల చేశారు.

అన్నులకు, ప్రజలకు శాంతిభద్రతలకు ఎటువంటి నష్టం కలిగించరాదని ప్రజా సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఎటి పరిణామానైనా ఎదుర్కొనడానికి పోలీసులు ముందుగా కట్టుదిట్టమైన భద్రతా గైకొన్నారు.

ఆంధ్ర బాంబే ప్రాంతాలలో అనేక మంది తమ రోజు అవసరాలకు వెలవపెట్టి తమ ఆస్తుల పరిరక్షణకు ఇళ్ళవద్ద వుండిపోయారని తెలుస్తున్నది.

గద్వాల్ పోలీస్ కాల్పుల వివరాలు

గద్వాల్‌లో తహసీల్ కార్యాలయంపై దాడిచేసిన ప్రత్యేక తెలంగాణా ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారని అధికార రీత్యా తెలియవచ్చినది.

ప్రదర్శకులు రాళ్లదుర్వారావి. పోలీసులు లాఠీఛార్జి జరిపారని మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ వి. కె. దాస్ తెలిపారు.

లాఠీఛార్జి వలన ప్రయోజనం లేకపోయినందున పోలీసుల కాల్పులు జరపవలసి వచ్చిందని అయన అన్నారు.

వనపర్తిలో లాఠీఛార్జి

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తిలో కూడా పోలీసులు లాఠీఛార్జి చేశారు. పోలీసులపైన, ఇతర అధికారులపైన విద్యార్థి ప్రదర్శకులు రాళ్ళు దువ్వారు.

ఎలగండ్ల పంచాయతీ ఉప సర్పంచ్ రాజీనామా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9— ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకోసం ఎలగండ్ల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీ జె. గులాబ్‌సింగ్ తమ పదవికి, సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

సర్వోదయ మండలి అధ్యక్షుని విజ్ఞప్తి

దౌర్జన్య దర్యలను విడనాడి, మానవత్వపు విలువలను కాపాడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకరరావు నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆందోళనను వెంటనే విరమించాలని కూడా అయన కోరారు.

రాష్ట్రంలో ఇటీవలి నెలలో జరుగుతున్న సంఘటనలపట్ల అయన విచారం వెలిబుచ్చారు. సమస్యను సంప్రతింపుల ద్వారా, పరస్పర అవగాహన ద్వారా పరిష్కరించుకోవాలని అయన సూచించారు.

మద్రాస్ సభ ఆర్గనైజర్ విజ్ఞప్తి

తెలంగాణా ప్రజలకు సంతృప్తి కలిగించే విధంగా తెలంగాణా సమస్యను శాంతియుతంగాను, సామరస్యపూర్వకంగా, కంగాను పరిష్కరించడానికితగినమార్గాలను అన్వేషించే విధంగా, తెలంగాణా ప్రజలను "వాస్తవ ప్రతినిధులైన" తెలంగాణా ప్రజాసమితి నాయకులు శ్రీ ఎస్. బి. గిరి, శ్రీ మదన్ మోహన్‌లను అహ్వానించాలని విజ్ఞప్తిచేస్తూ హిందూపత్రికా సభ అర్గనైజర్ కె. పి. ఎస్. పి. నాయుడుగారు శ్రీ విశ్వనాథ మాధవరావు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక టెలిగ్రాం పంపారు.

"ప్రస్తుత పరిస్థితిలో పరీక్షలను వాయిదా వేయాలి"

శ్రీ కె. వి. అయ్యర్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9— తెలంగాణాలో నెలకొన్న పరిణామాలను వాయిదా వేయాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయం విచక్షణయైన తెలంగాణా ఎయిడెడ్, ప్రయివేట్ స్కూల్స్ టీచర్స్ గిల్డ్ అధ్యక్షుడు శ్రీ కె. వి. అయ్యర్ నేడొక ప్రకటన చేస్తూ, దిగువ తరగతులకు వార్షిక పరీక్షలను నిర్వహించే విషయంలో ప్రభుత్వం తన ఉత్తర్వులను పునఃపరిశీలించాలని కోరారు.

ప్రస్తుత పరిస్థితిలో నేడు పరీక్షలలో వచ్చిన మార్కులు ప్రాతిపదికగా విద్యార్థులను ప్రమోట్ చేయవలసిందిగా విద్యా సంస్థల అధిపతులను ఆదేశించాలనీ మార్కులతోపాటు ఉత్తర్వులు జారీ చేయాలని కూడా ఆయన కోరారు.

యు. ఎస్. టి. యు. సి. ఉపాధ్యక్షుని ప్రకటన

ప్రత్యేక తెలంగాణా ఆందోళనలో పాల్గొనాలని 12 వేలమంది ఉపాధ్యాయులు సభ్యత్వమున్న తొమ్మిది ట్రేడ్‌యూనియన్లు నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ టి.యు.సి. ఉపాధ్యక్షులు శ్రీ టి. గోవిందసింగ్ నేడు తెలిపారు.

తెలంగాణా ఎన్. జి. ఓ. లు 15 వ తేదీన ప్రారంభించనున్న ఉద్యమాన్ని సమర్థించాలని కూడా ఈ యూనియన్లు నిర్ణయించినట్టు అయన తెలియజేశారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని తెలంగాణాలోని మొత్తం శ్రామికవర్గం బలపరచాలని అయన విజ్ఞప్తి చేశారు.

మునిసిపల్ కౌన్సిలర్ హామీ

ప్రత్యేక తెలంగాణా

బీహార్ రాజకీయాలలో నూతన పరిణామాలు

కాంగ్రెసు పార్టీ నుంచి 23 మంది శాసనసభ్యుల రాజీనామా

పాట్నా, ఏప్రిల్ 8— మరొక 22 మంది కాంగ్రెస్ శాసన సభ్యులతోపాటు తాను పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు బీహారు కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ రాణాషియో లోక్‌పతి వెల్లడించారు.

కొందరు బీహారు కాంగ్రెస్ నాయకులు తాను. తన సహచరులు సమతిచదకాలని కార్యకలాపాలలో పాల్గొంటున్నట్టు ఆయన ఆరోపించారు.

రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోవున్నదని, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలలో స్తబ్ధత ఏర్పడిందని అయన అన్నారు. అయితే ఈ సమస్యల గురించి ఒక్క నాయకుడు కూడా పట్టించుకోనడంలేదని ఆయన అన్నారు.

ఇటువంటి పరిస్థితులలో అనుభవానికి, శక్తి సామర్థ్యాలకు గురి లేవు వివరాని కాంగ్రెస్ పార్టీలో వి "మతతత్వం, కులతత్వం, ప్రాంతీయతత్వం" తమ సహకారాలకు మరియు అయిన పేర్కొన్నారు.

అదే కారణంగా తాము రాజీనామా చేస్తున్నట్టు ఆయన వివరించారు.

కోస్సీపూర్ ఆయుధ ఫ్యాక్టరీలో కాల్పులు

నలుగురు కార్మికులు మృతి; అయిదుగురికి గాయాలు

కలకత్తా, ఏప్రిల్ 8 — కోస్సీపూర్ ఆయుధ ఫ్యాక్టరీలో దౌర్జన్య పర్యలను హెచ్చుకున్న కార్మికులపై నేడు భద్రతా దళాలు కాల్పులు జరపడం మూలంగా నలుగురు చనిపోయారని, మరి అయిదుగురు గాయపడ్డారని ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన తొలివార్తలమీద తెలుస్తున్నది.

కార్మికుల మధ్య భద్రతాదళ సిబ్బందిపై రాళ్లు జరిపి తీవ్ర వాగ్వివాదం అనంతరం పోలీసు ప్రవేశించి ఒక రైఫిల్‌ను తీసుకు దాలువెళ్లి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డి. పి. ఘటర్జీ ఎత్తికల వారికి చెప్పాడు.

ప్రస్తుతం ఫ్యాక్టరీ 10 రోజుల్లో కాల్పులు జరపగా ఒకరు అక్కడికక్కడే మరణించారని అయన చెప్పాడు. మిగిలిన ముగ్గురు అస్పత్రిలో ప్రాణాలు కోల్పోయారు.

దారినపోయే దానయ్యల నిర్బంధం

హైదరాబాద్‌లో పోలీసుల చర్య

హైదరాబాద్, ఏప్రిల్ 8— శాంతిభద్రతల పేరిట పోలీసులు విచ్చలవిడిగా దారినపోయే దానయ్యలను కూడా నిర్బంధం లకి తీసుకున్న సంఘటన ఒకటి నేడు తెలియవచ్చింది.

మంగళ్ పేట్ మున్సిపల్ కాలనీ సమీపంలో రోడ్డు ప్రక్కన వున్న ఇనుపడు మిత్రులు మాట్లాడుకుంటూ వుండగా ఉన్నట్టు పోలీసు అధికారులు పైరేటెడ్ వ్యాన్‌లో వచ్చి ఇద్దరినీ దండిస్తూ తీసుకువెళ్ళారు.

ఉద్యమంతో తమకు ఏ విధమైన సంబంధం లేదన్నా వారు పెడచెవిపెట్టినట్టు పోలీసు అధికారులు వినలేదట.

సాయంత్రంనాలుకు పోలీస్ స్టేషన్‌లో హాజరుపెట్టి తర్వాత విడుదల చేశారు.

ఖమ్మం తెలంగాణా ఉద్యోగులనిరశనవ్రతం

మూడవనాడు ఆరుగురు దీక్ష వహించారట

ఖమ్మం, ఏప్రిల్ 9— తమ ఇతర కోర్కెలతో బాటు, తెలంగాణా ఎన్. జి. ఓ. లు నాయకుడు శ్రీ కె. ఆర్. ఆమోస్‌ను విడుదలచేయడం ఉద్యమ సంస్థ కోర్కెలంటల ప్రకటు. ప్రభుత్వ దృష్టి సారించడానికి గాను తెలంగాణా ఉద్యోగులు చేస్తున్న అందోళన వారి నిరశనవ్రతంలో మూడవరోజున ఈ క్రిందివారు పాల్గొన్నారు. మొత్తం ఆరుగురు నిరసన వ్రతం పూనారు:

శ్రీయుతులు కె. సత్యనారాయణ, ఎ. నాగేశ్వరరావు, ఎస్. హనుమంతరావు, పి. హెచ్. పుల్లయ్య, ఎక్. డి. జాన్‌ఖాన్, నీలకంఠం.

ఉల్లిపాలెం శ్రీ మేడూరి నాగేశ్వరరావు 59 వ జన్మదినోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రేపల్లె, ఏప్రిల్ 9—ఇటీవల గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు 59 వ జన్మదినోత్సవం రేపల్లె తాలుకా ఉల్లిపాలెంలో పరిషత్తు హైస్కూలులో జరిగినది.

సభకు గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహిస్తూ శ్రీ నాగేశ్వరరావు రాజకీయ రంగంలో తమకు మార్గదర్శకులు అన్నారు.

స్కూలు దాత శ్రీ డి. వి. నారాయణ బాబు సభను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. రామమోహన రావు స్వాగతం పలికారు. పాఠశాల తెలుగు పండితులు. బాలబాలికలు విడివిడిగా స్వాగత పత్రాలను సమర్పించారు.

ప్రసిద్ధ కవి. పండితులు పంపిన ఆశీస్సులు నవ రత్నాలుగా శ్రీ ఎక్కాటి వెంకట్రామయ్య సమర్పించారు. శ్రీ బోయారి ఆంజనేయప్రసాద్ పద్య "పంచామృతం" సమర్పించారు. సర్వశ్రీ కాకాని నరసింహారావు, కొండపిటి వెంకటకవి, ఎస్. రామకోటేశ్వరశాస్త్రి, వెంకటప్పయ్య, కలపాల బాలయ్యచౌదరి, ఎస్. ఇమాం పద్య, గద్యాలతో సమ్మానితులు అభినందించారు.

రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వైనెని వీరాంజనేయులు, రేపల్లె సమితి అధ్యక్షులు శ్రీ డి.వి. సుబ్బారావు, సర్వశ్రీ కొత్త నారాయణ, ఎ. నాగేశ్వరరావు, ఎస్. హనుమంతరావు, పి. హెచ్. పుల్లయ్య, ఎక్. డి. జాన్‌ఖాన్, నీలకంఠం,

ప్రత్యేక తెలంగాణా సాధనకై సహాయ నిరాకరణోద్యమం

జనగామ సభలో విద్యార్థి నాయకుడు శ్రీ శ్రీధరరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జనగాం, ఏప్రిల్ 9 — స్థానిక తెలంగాణా ప్రజాసమితి విద్యార్థుల కార్యనిర్వాహక సంఘం సంయుక్త నిర్వహణలోనే మొన్న ఇక్కడి ప్రత్యేక తెలంగాణా సదస్సు జరిగింది.

తెలంగాణా ప్రజాసమితి కన్వీనరు శ్రీ మదన్ మోహన్ అధ్యక్షతన వహించిన ఈ సమావేశానికి జిల్లాకా అంతటినుంచి దాదాపు 10 వేల మంది ప్రజలు హాజరయారు.

తొలుత, ఈ కోర్కె సాధనకై తమ ప్రాణాలు త్యాగం చేసిన విద్యార్థుల స్మృతి చిహ్నంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

శ్రీ సి. హెచ్. శంకరయ్య స్వాగత గీతం ఆలాపించగా, విద్యార్థి నాయకుడు శ్రీ పుల్లారెడ్డి ప్రత్యేక తెలంగాణా ఎటాన్ని అవిష్కరించారు.

తెలంగాణా ప్రజాసమితి కన్వీనర్ శ్రీ ఆర్. లక్ష్మారెడ్డి ప్రారంభోపన్యాసంచేస్తూ ప్రత్యేక తెలంగాణా రూపొందడానికి తన జీవితాన్ని, ఆస్తులను ధారపోయడానికి సిద్ధంగా వున్నానని తెలియజేశారు.

విద్యార్థులు తమ ఆందోళనను శాంతియుతంగా కొనసాగించాలని, ప్రత్యేక తెలంగాణా ఏర్పడేంతవరకు ప్రజలు సహాయ నిరాకరణోద్యమాన్ని సాగించాలని ప్రముఖ విద్యార్థినాయకుడు శ్రీ శ్రీధరరెడ్డి సూచించారు.

అమెరికాలో 52 రాష్ట్రాలు వున్నాయని, మన దేశంలోనే అయిదు హిందీ రాష్ట్రాలు వున్నాయని పూర్వ శాసనసభ్యులు శ్రీ కొరెపాటి ఎటాభిరామయ్య తమ ప్రసంగంలో పేర్కొంటూ శాంతియుతంగా పోరుదులవలె విడిపోవడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు.

ఈ ఉద్యమం రెండుకోట్ల తెలంగాణా ప్రజల వాణి అని శ్రీ ఎస్. వి. గిరి అభివర్ణించారు.

శాసనసభ్యులు శ్రీ పి. నరసింహారావు ప్రసంగిస్తూ తెలంగాణా మిగులు నిధులు, లభిస్తే వివేచిక అనుగుణంగా 150 కోట్ల రూపాయలని (94కోట్లు వస్తాయి. 66 కోట్లు బుణాలు. (గాంటులు రూపంలో) తెలియజేశారు. ఆయన తన ప్రసంగంలో ఉద్యోగుల నియామకంలో ప్రాంతవర్గాలలో జరిగిన అవకతవకలు, అన్యాయాన్ని గురించి వివరించారు.

శాసనసభ్యులు శ్రీయుతులు టి. లక్ష్మారెడ్డి, శ్రీ పుదుశోత్తంరెడ్డి, విద్యార్థి నాయకులు శ్రీ రమోత్తమరెడ్డి, స్థానిక న్యాయవాది శ్రీ మహమ్మద్ సల్లాహుద్దీన్, శ్రీ తెలంగాణా రామిరెడ్డి, పూర్వ శాసనసభ్యులు శ్రీ పందాల రాఘవులు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ దేవదాస్ వందనసమర్పణ చేశారు.

రేపల్లె తాలూకాలో ఉగ్రవాదులు

పంచాయతీరాజ్ పదవులకు రాజీనామాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఏప్రిల్ 9— ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్య పదవుల నుంచి ప్రతిఘటించడం పాత్యం కాదని, పోయుధ పోరాటం తప్ప వేరొక మార్గంలేదని తెలుపుతూ గుంటూరు జిల్లా రేపల్లెతాలూకాకేన్సు పల్లి వారిపాలెం సర్పంచ్ శ్రీ ముత్తురెడ్డి శ్రీరాములు తమ పదవికి రాజీనామా చేశారు.

తాయన రేపల్లె తాలూకా విప్లవకారుల సమన్వయ సంఘం కార్యదర్శి అని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

రేపల్లె పంచాయతీ సమితి వైస్-ప్రెసిడెంటు పదవికి శ్రీ చేతపూడి రంగయ్య, రేపల్లె మునిసిపల్ కౌన్సిలరు పదవికి శ్రీ కాపు మూరు సుబ్బారావు, బిట్టిపోలు పంచాయతీ సర్పంచి పదవికి శ్రీ కుక్కల భాస్కరరావు, పిరాట్లంక పంచాయతీకి శ్రీ కట పరమానందం, చెమ్మపల్లివారిపాలెం పంచాయతీకి శ్రీ దూళిపాళ నరసింహారావు కూడా రాజీనామా చేశారు.

చేతపూడి పంచాయతీ సర్పంచు కనవరి వెంకటసుబ్బయ్య కూడా తమ పదవికి రాజీనామా చేశారు.

అమోస్ విడుదలకు వరంగల్లు జిల్లా ఉద్యోగులు నిరశనదీక్ష

వరంగల్లు, ఏప్రిల్ 9—శ్రీ ఆమోస్‌ను వెంటనే బేషరతుగా విడుదల చేయవలసిందిగా కోరుతూ వరంగల్లుజిల్లా ఎన్.జి.ఓ.లు చేస్తున్న అందోళన వారి నిరశనవ్రతంలో ఈ కిందివారు పాల్గొన్నారు.

శ్రీయుతులు వి.వి. రామయ్య, టి. ఎల్లయ్య, కె.ఎస్.మధుసూదన్ ఆదాయ్, ఎస్. వెంకటాచలం, శంకరరావు, మహమ్మద్ యూసఫ్, ఎస్. రుక్నుద్దీన్, డి. సత్యనారాయణ, పి. సూర్యనారాయణ, ఎ. రంగారెడ్డి పి. సత్యనారాయణ, ఎస్. వెంకటనారాయణ, మహమ్మద్ ఇక్బాల్, సిహెచ్. రాజేశ్వరరావు, పి. యాదగిరి, బి. జనార్దన్, ఆర్.ఎస్. నరసింహారావు. టి. శ్రీనివాసస్వామి. కె. సత్యనందం. టి. లక్ష్మీకాంతం, కె. రామగోపాలరెడ్డి.

ఆంధ్రప్రదేశ్ మిల్క్ కమిషనర్‌గా నియమించబడిన డాక్టర్ డి సంజీవిరెడ్డి

గన్నవరంలో ఇరిఫ్ పంటకై అధికరాలుబడి విత్తనాలు

430 ఎకరాలలో జయ, పద్మ, హంస సాగు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తరిగొప్పుల, ఏప్రిల్ 9— కృష్ణాజిల్లా గన్నవరం సమితిలో ఇరిఫ్ పంట కాలంలో సాగుకు అధిక రాలుబడి వరి రకాలలో ఒకటైన బి. ఆర్-5 విత్తనాలు 200 టన్నులు విక్రయించబడినవి.

ఈ ఏడాది దాన్యసంపదగా జయ, పద్మ, హంస రకాలు 430 ఎకరాలలో సాగు జరిగింది. జయ (బి. ఇ. టి 723) 45 ఎకరాలలో వేశారు. ఈ పైరు బి. ఆర్-8 కంటె 10 రోజులు ముందుగా కోతకు వస్తుంది. 10 శాతం దిగుబడిలో వికరం వుంటుందని వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావు అన్నారు.

పద్మ (సి ఆర్. 28-25) సమితిలో 350 ఎకరాలలోను, హంస 40 ఎకరాలలోను వేశారు. ఈ పైరులు నేటి వరకు చక్కని ఏపుతో సంతృప్తికరంగా వున్నవి. జయ పైరు దుబ్బు కూడా అధికంగా కనబడుతున్నదని రైతులు అనుకొంటున్నారు.

ఇరిఫ్ పంట కాలంలో రైతులు బి. ఆర్.-5 విత్తనం అందించడానికి సమితి అధ్వర్యాన ఏర్పాట్లు వుంచబడింది. గుత్తి అక్కుచ్చు కూడా 400 బస్తాలు విత్తనం కోసం విత్తనం చేశారు. రైతులకు అధికరాలు బరి సాగుకు కావలసిన సలహాలను ఇవ్వడంలో సమితి అధ్యక్షుడు డాక్టర్ సి. ఎస్. రాయుడు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె. జి. అప్పారావు పాల్గొంటున్నారు.

ఎనికేపాడులో పాఠశాల

తరిగొప్పుల, ఏప్రిల్ 9— కంకిపాడు సమితిలోని ఎనికేపాడు హరిజనవాడలో ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలను సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరు శేషవరావు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ కోనేరు వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కోకా చలపతిరావు, శ్రీ మైనేని లక్ష్మణస్వామి, శ్రీ కోనేరు రంగారావు ప్రభృతులు మాట్లాడారు.

శ్రీ కోనేరు నాగభూషణం వందన సమర్పణం చేశారు.

హరిజన దినోత్సవం

తరిగొప్పుల, ఏప్రిల్ 9 — కంకిపాడు సమితిలోని మద్దూరులో ఇటీవల హరిజన దినోత్సవం జరిగింది. సభకు సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరు శేషవరావు అధ్యక్షత వహించారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కోకా చలపతిరావు హరిజన దినోత్సవం ప్రాముఖ్యత గురించి సమితిలో హరిజనాభ్యుదయ కృషి గురించి వివరించారు.

రోడ్డవల్లూరు మెడికల్ ఆఫీసర్ శ్రీ ఎస్. వి. సుబ్బయ్య, సమితి విద్యావిస్తరణాధికారి శ్రీమతి టి. పుష్పావతి, ముఖ్యసేవిక శ్రీమతి వి. విమల పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీ గొంది రామప్రసాద్ వందనసమర్పణం చేశారు.

జూదరుల అరెస్టు

తరిగొప్పుల, ఏప్రిల్ 9— కృష్ణాజిల్లా అడరోడ్డువద్ద 14 మందిని జూదమాడుతున్నారన్న సమాచారంపై పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులు విజయవాడ తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి.వి. కృష్ణారావు ఆధ్వర్యాన జరుగగా, గన్నవరం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వీరభద్రరావు, పి. టి. బాదరి పాల్గొన్నారు.

తరిగొప్పుల వద్ద యువకుని మరణం

తరిగొప్పుల, ఏప్రిల్ 9—విజయవాడ, మచిలీపట్నం లైనులో తరిగొప్పుల స్టేషన్ వద్ద ఏప్రిల్ 2 వ తేదీ రాత్రి ఒంటి గంటకు బందరు వెళ్ళే పాసింజర్ కింద పడి ఒక యువకుడు మరణించాడు. వి జయ వాడ పోలీస్ హెడ్‌కాన్‌స్టేబుల్ శ్రీ ఎస్. వి. సుబ్బారావు, ఎ. ఎస్. ఎం. శ్రీ ఎస్. నాగేశ్వరరావు. గ్రామమున్సిఫ్ శ్రీ వి. భాగయ్య చౌదరి శవపంచనామా జరిపారు.

ఇతనికి సుమారు 25 సంవత్సరాలువుంటాయని, ఒక కామ గడియారం చేతికి వున్నదని, బట్టలపై క్వాలిటీ టైలర్సు, గుడివాడ అని లేబిళ్ళ వున్నవని వీరు చెప్పారు. ఈ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వుడుచేరి అసెంబ్లీలో ఆరోగ్య మంత్రి

శ్రీ వి. కైలాసనుబ్బయ్య ఏప్రిల్ ఎనిమిదవ తేదీన మాట్లాడుతూ, ఉద్యోగుల ప్రభుత్వ పీమా పథకాన్ని అమలుకు పదిలో అక్షరమాలను అరికట్టడానికి తగు చర్యలను రేసి కొనగలమని హామీనిచ్చారు.

కంకిపాడు సమితిలో హరిజనకుటుంబాలకు ఆర్థిక సహాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తరిగొప్పుల, ఏప్రిల్ 9 —కృష్ణాజిల్లా కంకిపాడు రహదారి బంగా అవరణలో ఇటీవల ప్రొద్దుటూరు, గొపాం, తోడ్పు గల్లు గ్రామాలకు చెందిన 201 హరిజన కుటుంబాలకు డు 60 ల వంతున గృహ నిర్మాణానికై విజయవాడ సబ్-కలెక్టరు శ్రీ టి నాగిరత్నం ఆర్థిక సహాయం అందజేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరి శేషవరావు మాట్లాడుతూ 41 గ్రామాలలో హరిజనులు స్థిరపడి వున్నారని, 18 గ్రామాలకు ఇండ స్థలాలు అప్పగించారని, 10 గ్రామాలలో పట్టాల పంపిణీ జరిగిందని, ఎనిమిది గ్రామాలలో గృహ నిర్మాణానికై ఆర్థిక సహాయం రు60 ల వంతున, రెండు గ్రామాలలో వంద రూపాయల వంతున పిట్టాలు జరిగిందని, మంచినీటి సౌకర్యం ఒక్కొక్కదానిలో 25 గ్రామాలకు అవకాశం కల్పించబడిందని అన్నారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుచే కానూరులో మంచినీటి బావికి శంకుస్థాపన జరిగిందని, లక్ష 25 వేల వ్యయంతో, సమితి, పరిధిలో ఛరించే పద్ధతిలో హరిజనుల వాడకు రోడ్లు నిర్మాణానికై ప్రతిపాదనలు పంపబడ్డాయని, రీడింగ్‌రూములు నిర్మాణ అంశ కొలగిందగానే పూర్తి చేస్తామని డాక్ డెవలెవ్ మెంటు ఆఫీసర్ శ్రీ కొకా చలపతిరావు అన్నారు.

గూడవల్లి సర్పంచ్ శ్రీ కోనేరు రంగారావు, మాజీ శాసనసభ్యులు శ్రీ మైనేని లక్ష్మణస్వామి ప్రభృతులు మాట్లాడారు. ఎ.పి.ఆర్.ఓ. శ్రీ పి.వి. రామరాజు వందన సమర్పణ చేశారు.

నూరుపాళ్ళు పన్నుల వసూలు

కంకిపాడు సమితి తోట్ల వల్లూరు పంచాయతి కింద మార్చి 31వ తేదీనాటికి అన్ని రకాల పన్నులు నూరుపాళ్ళు వసూలైనాయని సర్పంచ్ శ్రీ గన్నె బసవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. కృష్ణమూర్తి, సిబ్బంది, ప్రజల సహకారంతో పని చేశారని శ్రీ బసవరావు అన్నారు.

చేనేత పారిశ్రామికుల సమస్యలకు వాస్తవిక పరిష్కారం

నల్లగొండ చేనేత వారోత్సవ సభలో వక్తల అభ్యర్థన

నల్లగొండ, ఏప్రిల్ 9— 15 వ అఖిల భారత చేనేత వారోత్సవం మొన్న ఇక్కడ రెండురోజులపాటు జరిగింది. ఏ పి మి ది చేనేత కార్మికుల సంఘాలు, ఒక ఉన్నితేనే పర్యక్షల సహకారసంఘం ఈ ఉత్సవంలో పాల్గొన్నాయి.

పాల్గొన్న శ్రీమతి శారదా గ్రోవర్ అధ్యక్షత వహించారు.

మొదటిరోజు జరిగిన ఉత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ రమేష్‌గ్రోవర్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి, స్థానిక నాగార్జున కళాశాల ప్రిన్సిపాలు శ్రీ వి. హెచ్. శివశంకరనారాయణ, శ్రీయుతులు పురిజల రంగారావు, టి. వెంకటనారాయణ, కాయ వి శ్రీశైలం ప్రభృతులు సభలో ప్రసంగించారు.

వక్తలు, నల్లగొండలో చేనేతఉద్యమం గురించి, తమ ఉనికి నిమిత్తం నేతపనివారు పడిన కష్టాలను వివరించారు.

రెండవ రోజున జరిగిన సభకు శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం తగినంత లభ్యం కాకపోవడం, చేనేత ఉత్పత్తుల గిరాకి తగ్గుదల, మిల్లుల నేత వారి బోటీలవంటి సమస్యలకు వాస్తవిక పరిష్కారాన్ని కనుగొనాలని శ్రీ ఎం. నరసయ్య అభ్యర్థించారు.

శ్రీ సిహెచ్. శంకరరావు ప్రసంగిస్తూ, జీవనభృతి నిమిత్తం నల్లగొండ నుంచి పొడుగు రాష్ట్రానికి తరలి వెళ్ళిన దాదాపు మూడువందల నేత పని వారల కుటుంబాలను తిరిగి రప్పించాలని, వారికి పునరాశ్రయం కల్పించాలని కోరారు.

నేత పనివారల ఇబ్బందులపై పరిశీలన జరుపగలమని జిల్లా కలెక్టర్ శ్రీ రమేష్ గ్రోవర్ వాగ్దానం చేశారు.

లలిత సంగీతం కళాకారులను బహుమతులు పంచిపెట్టారు.

కాపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎం. కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

ఉప్పలూరువద్ద రైల్వేగేటు లాడీలో యువతి శవం

పోలీసులచే దర్యాప్తు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తరిగొప్పుల, ఏప్రిల్ 9— విజయవాడ-బందరు రైలుమార్గం ఉప్పలూరు స్టేషన్ లెవెల్‌క్రాసింగ్‌గేట్ లాడీలో సుమారు 20 సంవత్సరాల యువతి శవాన్ని కనుగొన్నారు.

శవాన్ని ఇబ్రాహీ పోస్టుమార్టం కొరకు గన్నవరం పంపారు.

రైల్వేపోలీస్ సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ టి. రామారావు దర్యాప్తు చేస్తున్నారు.

హతురాలిపేరు నె ప్రస్తుతం మరియన్ను అని, అమ్మాయిలు వాస్తవ్యురాలని పోలీసుల ద్వారా తెలుస్తున్నది.

విజయవాడలో సీసాలతో పాలు అమ్మకం

11 వ తేదీ నుంచి ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 9— విజయవాడ పాలవిక్రేతలో వివిధోద్యోగులకు 11 వ తేదీ సాయంత్రం నుంచి సీసాలతో పాలను సప్లయి చేస్తాయి. పట్టణంలోని ఇతర ప్రాంతాలకు కూడా సీసాలతో పాలను సప్లయి చేసే పద్ధతిని క్రమంగా ప్రవేశపెడతారు.

అందుకు వివిధోద్యోగులు తమకు అవసరమైనభాగీసీసాలను, తదుపరి ప్రాంతాలలో పాల సంపిణీ కేంద్రాల నుంచి కొనుగోలు చేయవచ్చు. అంతేకాదు భారీ సీసాలను 65 పైసలు చొప్పున అమ్ముతారు. సీసాలో పాలను లీటరు రూపాయి పదిపైసలు చొప్పున అమ్ముతారు.

రాజభవన్ ముందు 'ధరణ'కు బృందం

జగ్గయ్యపేట నుంచి 15 మంది జనసంఘం కార్యకర్తల పయనం

జగ్గయ్యపేట, ఏప్రిల్ 9— రాజధానిలో రాజభవన్ ముందు నేడు "ధరణ" జరపడానికి కృష్ణాజిల్లా జగ్గయ్యపేటనుంచి రాష్ట్రీయులు శ్రీ కొమరగిరి కృష్ణమోహన రావు నాయకత్వాన 15 మంది జనసంఘం కార్యకర్తలు నిన్న రాత్రి బయలుదేరి వెళ్ళారు.

ఈ సందర్భంగా శ్రీ కృష్ణమోహన్ నేడొక ప్రకటన చేస్తూ రాష్ట్రంలోని అదాల గోపాలం మోషిస్తున్నా ఇంకా సవరిని అంటిపెట్టుకు కూర్చున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పైభారిని తీవ్రంగా గర్హించారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన నేటి ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయనలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

గుంటూరు ప్రాంతీయ రైల్వే సలహా సంఘం

గుంటూరు, ఏప్రిల్ 9— గుంటూరు ప్రాంతీయ రైల్వే సలహా సంఘ సభ్యులుగా ఈ క్రిందివారిని దక్షిణ మధ్యరైల్వే విజయవాడ రీజినల్ మేనేజింగ్ డైరెక్టర్ నియమించారు.

శ్రీయుతులు వి. రాజగోపాలరావుచౌదరి (బార్ అసోసియేషన్), తల్లంపి వెంకటబాబారావు (ఇండియన్ బాంబర్ ఆఫ్ కామర్స్), త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త (ఆంధ్రదేశ రైలు వ్యాపారుల సంఘం), ఎస్. సత్యనారాయణరావు (ప్రెస్ క్లబ్), జి. టి. డి. రామచంద్రరావు (ఇండియన్ టుబాకో అసోసియేషన్), కె. ఎం. ఎస్. గుప్త (రైస్ మిల్లర్సు అసోసియేషన్), జి. రామస్వామి రెడ్డి ఎం. ఎల్. ఎ. (జిల్లాపరిషత్). కార్యదర్శి (గుంటూరు మునిసిపాలిటీ). తెల్లాకుల జాలయ్య (ప్రత్యేక ఆహ్వానితులు).

ఈ సంఘానికి చెయిర్మన్‌గా డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ వ్యవహరిస్తారు.

ఆకాశవాణి

శుక్రవారం ఏప్రిల్ 11

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బొలెవనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గము, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్ వలె. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30 ఆంగ్లంలోవార్తలు. 1.40 పనిదినంటలు, 1.50 తెలుగులోవార్తలు, 2.00 వాతావరణం, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 పద్యనటనం 7.00 తెలుగులోవార్తలు, 7.15 వంటకీమలు, 7.45 రసమంజరి, 8.15 పి.లక్ష్మీకాంతమ్మ 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 చిత్రసీమ, 10.30 అంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 7.40 స్వరవల్లరి, 7.45 సూక్తిముక్తావళి, 7.55 సూక్తిముక్తావళి, 8.15 ఆంగ్లంలోవార్తలు, 8.30 వాద్యగోష్ఠి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు. 2.00 వాతావరణం, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.25 వ్యవసాయ దారులకు, 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7.00 తెలుగులోవార్తలు, 7.15 విజ్ఞానవీచిక 7.30 చిత్రసీమ 7.45 రసమంజరి 8.30 లలిత సంగీతం 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 చిత్రసీమ, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగంసంగీత్. మ॥ 2.00 శాస్త్రీయసంగీతం 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంసంగీత్, 8.00 మరాటీకార్యక్రమం. 8.30 విరామసంగీతం. 8.45 హిందీలో వార్తలు. 9.00 చిత్రపటీసే, 9.15 ఉర్దూలో వార్తలు. 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 వాద్యసంగీతం. 7.15 తమిళంలో వార్తలు 7.30 గాంధీఅంజలి, 7.55 విరామసంగీతం, 8.00 రాగంతానంపల్లవి, 8.45 చిత్రగానం, 9.45 వాద్యసంగీతం : గోలుబాద్యం 10.00 నాదస్వరం, 10.30 మధుర సంగీతం, 10.55 ఆంగ్లంలోవార్తలు. మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.00 స్త్రీలకు. 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి. సా॥ 6.30 సంగీత పాఠము 6.00 విరామసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ. 6.30 వరి పయం 6.45 శ్రోతలకోరిన పాటలు 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 నాదస్వరం 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని. 7.00 తెలుగులోవార్తలు, 7.30 ఇతిహాస 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలోవార్తలు. 1.50 తెలుగులోవార్తలు సా॥ 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.30 పద్య పఠనం, 7.00 తెలుగులో వార్తలు, 7.45 చిత్రగానం 8.15 అంజలి, 8.30 వాద్యసంగీతం, 8.45 హిందీలో వార్తలు, 9.00 అంగ్లములో వార్తలు, 9.15 ధీలి సంచి రీలే, 10.30 అంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రస

క్రీడాభిరామం

జాన్ మనోవా కబాడీ ట్రోఫీ శాంతి క్లబ్ కు కైవసం

'బి' డివిజన్ ఫైనల్స్‌లో 47-27 స్కోరుతో మలక్ పేట ప్లేగ్రౌండ్ జట్టుపై విజయం

హైదరాబాద్, ఏప్రిల్ 9—

ఎ.ఎమ్.సి.ఎ లో నిన్న జరిగిన "బి" డివిజన్ ఫైనల్‌లో గెలుపొందిన శాంతి క్లబ్, జాన్ మనోవా కబడ్డీ ట్రోఫీని కైవసం చేసుకొన్నది.

శాంతి క్లబ్ 47-27 స్కోరులో మలక్ పేటపై గెలుపొందడం జరిగింది. లఖన్ సింగ్, రాజ్‌కుమార్‌లు శాంతి క్లబ్ విజయానికి కృషిచేశారు. మలక్ పేట జట్టు తొలుత ఆటలో విజృంభించింది. శాంతి క్లబ్‌కు ఆశ్చర్యం కలిగించే విధంగా మలక్ పేట జట్టు 10-3 స్కోరుతో ఆధిక్యం సాధించింది.

అయితే తరువాత శాంతి క్లబ్ విజృంభించి, 13-18 స్కోరును సమానం చేయడం జరిగింది. లఖన్‌సింగ్ వరుసగా ఆరుగురు పాయింట్లు సాధించారు. ఆట భోజనం గడిచేసరికి మలక్ పేట 19-18 తో ఆధిక్యంలో ఉన్నది.

ఆరు నిండు నిముషాలు ప్రారంభమైన తరువాత రెండు జట్లవారు చాలా జాగ్రత్తగా ఆడారు. తొమ్మిదవ నిముషంలో రామ్‌రాజ్ సాయిలను పట్టుకొని, 19-19 తో స్కోరును సమంచేశారు. ఆ తరువాతనుండి ముగిసేవరకు శాంతి క్లబ్బులు 21-24 స్కోరుతో సమాన స్థితిలో ఉన్నాయి.

తరువాత అదనపు సమయంలో ఆధిక్యంలో శాంతి క్లబ్ ఆధిక్యం వహించింది.

హైదరాబాద్ ముని సిపాలిటీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ టి. రాజగోపాలాచారి విజేతలకు బహుమతులను అందజేశారు. టోర్నమెంట్ డైరెక్టర్ శ్రీ హరిప్రసన్న వివేక్ పనిచేశారు.

రెండు జట్లలోని క్రీడాకారులు:—

శాంతి క్లబ్: లఖన్‌సింగ్, (కెప్టెన్) రాజ్‌కుమార్, సత్యనారాయణ, విజయప్రకాష్, ఆంజనేయస్వామి, కమల్‌సింగ్, తైపాల్, సుమన్ పేట ఎస్.డి సత్యబాబ్ అయిలాలీ, (కెప్టెన్) తహసీన్ అలీ, హమీద్‌ఖాన్, టి. మోహన్ ముత్యాలుద్దీన్, సత్యబాబ్ ఇనియత్ అలీ, పి.ఎ ఇబ్రహీం.

మలక్ పేట: లక్ష్మీనారాయణ, (కెప్టెన్) రాజ్‌కుమార్, సత్యనారాయణ, విజయప్రకాష్, ఆంజనేయస్వామి, కమల్‌సింగ్, తైపాల్, సుమన్ పేట ఎస్.డి సత్యబాబ్ అయిలాలీ, (కెప్టెన్) తహసీన్ అలీ, హమీద్‌ఖాన్, టి. మోహన్ ముత్యాలుద్దీన్, సత్యబాబ్ ఇనియత్ అలీ, పి.ఎ ఇబ్రహీం.

ఏలూరు క్రికెట్

ఏలూరు, ఏప్రిల్ 9— మొన్న ఇక్కడ జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో విజయ క్రికెట్ క్లబ్, 31 పరుగులతో యునైటెడ్ వండర్స్ క్రికెట్ క్లబ్‌ను ఓడించింది. కె. కృష్ణారావు అవుట్ కాకుండా విజయక్లబ్‌కు 102 పరుగులు సాధించాడు.

స్కోరు: విజయ క్రికెట్ క్లబ్ ఏడు వికెట్లకు 191. (కె కృష్ణారావు 102 నాటౌట్, దాసరాజు 34. షేక్ బాషా 4 వికెట్లకు 97. విజయకుమార్ మూడు వికెట్లకు 477).

యునైటెడ్ వండర్స్ క్లబ్: 162 (ఇబ్రహీం 52. ఎం. సుబ్బారావు 37. దళవికాంత్ 22. దాసరాజు 6 వికెట్లకు 68. కె. కృష్ణారావు 3 వికెట్లకు 87).

విశాఖ క్రికెట్

బ్లూస్ "బి" జట్టుపై ఎఫ్.ఎ.సి.సి గెలుపు

విశాఖపట్నం, ఏప్రిల్ 9— మెడికల్ కాలేజి గ్రౌండ్సులో మొన్న జరిగిన "బి" డివిజన్ లీగ్ క్రికెట్‌లో ఎఫ్.ఎ.సి.సి జట్టు తొమ్మిది వికెట్లలో వైజాగ్ బ్లూస్ "బి" జట్టును ఓడించడం జరిగింది.

స్కోరు: వైజాగ్ బ్లూస్ "బి" 60 (ఆనందరావు 20. కాయికుమార్ మూడు వికెట్లకు 8. నగేష్ మూడు వికెట్లకు 6).

ఎఫ్.ఎ.సి.సి. 71 (నగేష్ 35 నాటౌట్. రవి శంకర్ 30.)

విజయవాడలో రాష్ట్రస్థాయిలో క్యారమ్స్ పోటీలు

గుంటూరు, ఏప్రిల్ 9— ఆంధ్ర స్టేట్ క్యారమ్స్ ఛాంపియన్ షిప్ మే 8నుండి తొమ్మిదవ తేదీవరకు విజయవాడలో నిర్వహించనున్నట్టు రాష్ట్ర క్యారమ్స్ అసోసియేషన్ కార్యదర్శి తెలియజేశారు.

హైదరాబాద్‌లో పోలీసు బందోబస్తు

ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మాజయరాం ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 9— తెలంగాణా ప్రజా సమితి జరపనున్న సత్యాగ్రహాల వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితిని ఎదుర్కొనడానికి తీవ్ర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మాజయరాం వెల్లడించారు.

నగరంలోని అందరులను భయపెడుతూ వెలువరించిన కరపత్రాలను తమ డిపార్ట్‌మెంట్ పరిశీలించుకున్నట్టు ఆయన చెప్పాడు.

రాష్ట్రంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టుచేసిన 48 మందితో సహా ఇంతవరకు మొత్తం 480 మందిని అరెస్టు చేసినట్టు ఆయన వెల్లడించారు.

జర్నలిస్టులను వారు జరుపుతున్న రాజకీయ కార్యకలాపాలనుబట్టి నిర్బంధించినట్టు ఆయన చెప్పాడు. పత్రికల నిషేధ క్రింద ఇట్టి చర్యలను జరపడానికి ఎవరినీ ఆనుమతించనని ఆయన అన్నాడు.

నగర పోలీస్ కమిషనర్ తీవ్రంగా వ్యవహరించినట్లు వచ్చిన ఆరోపణలను పెద్దగా ఎట్టించుకొనవలసినపనిలేదని, తాను ఆ సమయంలో ఆయనతో చెంటపున్నానని ఇన్‌స్పెక్టర్ జనరల్ చెప్పాడు.

విపణివీధి

విజయవాడ, ఏప్రిల్ 9—

బులియన్ మార్కెట్

పండి 1 కిలోగ్రాము	483.95
10 గ్రాములు	4.00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	400.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్లు 75 కి.గ్రా.	47.00
నెంబర్లు	—

బియ్యం (పాతవి)

అక్కుపట్లు 100 కి. గ్రా	104.00
నెంబర్లు	118.00

అపరాలు

కందులు	73.00
మినుములు	100.00
పెసలు	104.00
శనగలు	88.00
వేడుశనగకాయ	—
వేడుశనగపప్పు	—
వేడుశనగ నూనె	393.70

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.

"ముఖ్యమంత్రి వెంటనే వైదొలగడం అవసరం"

లోకసభలో కమ్యూనిస్టు సభ్యుని ప్రకటన

తెలంగాణా రక్షణల గడువును పొడిగించడంపట్ల కాంగ్రెసు సభ్యుడు శ్రీఎన్.పి.సి.నాయుడువిమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినందున, శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. కె. వాసుదేవన్‌నాయర్ నిన్న లోకసభలో తెలంగాణా పరిస్థితిపై చర్చ సందర్భంలో కోరారు.

ప్రభుత్వం అనేక చర్యలను గైకొంటున్నట్టు ప్రకటించినప్పటికీ, రాష్ట్రంలో ఇంకా అల్లర్లు కొనసాగుతున్నందున శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయడం అవసరమని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రజల కోర్కెల పట్ల తమ పార్టీకి పూర్తి సానుభూతి వున్నదని, అయితే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోర్కెను తమ పార్టీ వ్యతిరేకిస్తున్నదని శ్రీ వాసుదేవన్ నాయర్ అన్నాడు. ప్రత్యేక రాష్ట్రం కావాలని వివాదాలు చేస్తున్నవారికి, వాస్తవంగా ప్రజల ప్రయోజనాల పట్ల ఆసక్తిలేదని ఆయన అన్నాడు.

పార్లమెంటరీ కమిటీ నియామకం వల్ల "సమస్య" పరిష్కారం కాగలదని తాము భావించడం లేదని ఆయన అన్నాడు.

అయితే సభలోని వివిధ పార్టీల వారు ఒక అవగాహనకు వచ్చి పార్లమెంటరీ కమిటీని నియమిస్తే అందుకు తమ పార్టీ వ్యతిరేకించబోదని కూడా ఆయన చెప్పాడు.

అన్ని రాజకీయ పక్షాలవారిని సమావేశపరచి, తెలంగాణా సమస్యకు పరిష్కారం కనుగొనాలని శ్రీ నాయర్ పేర్కొన్నాడు.

శ్రీ అనంతరావు పాటిల్

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అనంతరావు పాటిల్ మాట్లాడుతూ, తెలంగాణా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి ప్రధానిగాని లేదా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేంద్ర మంత్రిగాని ఇంతవరకు రాష్ట్రాన్ని సందర్శించక పోవడంవల్ల కాంగ్రెసు సభ్యుడు శ్రీ అనంతరావుపాటిల్ విచారం వెలిబుచ్చాడు.

పార్లమెంటరీ కమిటీ నియామకంవల్ల సమస్య పరిష్కారం కాకపోగా, మరింత జటిలం కాగలదని ఆయన అన్నాడు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇ. కె. నయనార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రాదేశిక సమగ్రత పరిరక్షణ విషయంలో వివిధరాజకీయ పక్షాలమధ్య భేదాభిప్రాయాలున్నట్టు అంగీకరించాడు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌కు పార్లమెంటరీకమిటీని పంపాలన్న ప్రతిపాదనకు తమ పార్టీ వ్యతిరేకమని ఆయన అన్నాడు.

శ్రీ రాదీరే సూచన

ఎస్. ఎస్. పి. గ్రూపు నాయకుడు శ్రీ రాదీరే మాట్లాడుతూ, పార్లమెంటరీ కమిటీ నియమించాలన్న సూచనను సమర్థించాడు.

పార్లమెంటులోని అన్ని పక్షాల వారిని ఈ కమిటీకి సభ్యులుగా నియమించాలని అన్నాడు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి జరిగిన పోటీలో ప్రధాని ఇందిరకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సహకారం చేసినందున, పార్లమెంటరీ కమిటీ నియామకం ప్రతిపాదనను ప్రవేశపెట్టడం జరిగినట్టు శ్రీ రాదీరే ఆరోపించాడు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పట్ల శ్రీమతి ఇందిరాగాంధి తృతీయ జాతీయ పార్టీతో వ్యవహరిస్తున్నట్టు ఆయన పేర్కొన్నాడు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. పి. సి. నాయుడు ప్రసంగిస్తూ, తెలంగాణా ప్రజలకు సమస్యలు అయిదేళ్ళకు మాత్రమే ఉద్భవించడం జరిగినదని అయితే, వాటిని ప్రతి సంవత్సరం పొడిగించడం జరుగుతున్నదని అన్నాడు.

ఒక విదేశీయుడు, భారత పౌరసత్వాన్ని ఇండియాలో వదిలేశాడు వదిలేస్తే పొందవచ్చునని, అయితే కొన్ని జిల్లాలకు చెందిన ఆంధ్రులు హైదరాబాద్ నగరంలో తమ స్థానాన్ని పొందజాలకపోతున్నారని ఆయన అన్నాడు.

డి. ఎమ్. కె. సభ్యుని సూచన

డి. ఎమ్. కె. సభ్యులు శ్రీ అంబాశంకర్ మాట్లాడుతూ, పార్లమెంటరీ కమిటీ వల్ల సమస్యకు పరిష్కారం కాదని అన్నాడు. గత ఎన్నిసంవత్సరాలుగా పరిష్కరించిన సమస్యలను పరిష్కరించి, ఇప్పుడు కనుగొనడం అవసరమని ఆయన అన్నాడు. తెలంగాణా ఆందోళనకు దారితీసిన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవకతవకలను అందరు తెలుసుకొనడం జరిగింది. ఇప్పుడు సమస్య పరిష్కారానికి తగిన మార్గాన్ని అన్వేషించడం అవసరమని ఆయన అన్నాడు.

తెలంగాణాలో సమస్య కేవలం శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య అనన్నట్టు ప్రకటించినప్పటికీ, రాష్ట్రంలో ఇంకా అల్లర్లు కొనసాగుతున్నందున రాష్ట్రప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించగలదని అన్నాడు.

అందువల్ల పార్లమెంటరీ కమిటీని తెలంగాణాకు పంపవలసిన అవసరం లేదని అన్నాడు. మల్టీ రూల్స్‌నుకొటివేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన దృష్ట్యా, అందులు ప్రత్యామ్నాయంగా, తెలంగాణా ప్రాంతం వెనుకబడినతనాన్ని నిర్మూలించడానికి రాజ్యాంగబద్ధమైన చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

తిరిగి అధ్యక్ష పదవికి చాంగ్ కై-షేక్ ఎన్నిక

తైపే, ఏప్రిల్ 9— కొమింటాంగ్ చైనా ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్ నేడు తిరిగి పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. కొమింటాంగ్ పార్టీ పదవ జాతీయ మహాసభలో ఎన్నిక ఫలితం ప్రకటించగానే ప్రతినిధులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్, విజయవాడ

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట సమీపమున గల తమ జమలాపురం ద్వారీలనుండి సుమారు ఐదు లక్షల టన్నుల సున్నపురాయిని ఒక సంవత్సరంపాటు రవాణా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఫ్యాక్టరీవద్ద అన్‌లోడింగ్ మినహాయించి, క్వారీల వద్ద లోడింగ్‌లో సహా రేటు తెలియపర్చవలెను.

సీల్డు టెండర్లు ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్, విజయవాడ వారికి 15 ఏప్రిల్ 1969 లోగా చేరవలెను.

విజయవంతమైన 2 వ వారం

శ్రీ రీలామహల్ — విజయవాడ

రోజూ 3 ఆటలు

ఆ దివారం ఉదయం ఆట కూడా కలదు

భయంకర వీరగూఢచారి

(ఈస్ట్‌మన్ కలర్)

Count Down to Dooms Day



పాకిస్తాన్‌లో విద్యార్థి నాయకులకు శిక్షలు

రావల్పిండి, ఏప్రిల్ 9— వచ్చిన నవంబర్‌లో పాకిస్తాన్‌లో విద్యార్థుల ఆందోళనకు నాయకత్వం వహించిన అబ్దుల్ రహీద్ షరీఫ్ సంవత్సరం శిక్ష విధించారు.

రావల్పిండి విద్యార్థుల కార్యదర్శిగా పనిచేసిన షరీఫ్ అప్పటి అధ్యక్షుడు షరీఫ్‌కు ఆరుగురు విద్యార్థి నాయకులకూ శిక్ష విధించారు.